వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 93 విశాఖపట్నం, 18 జనవరి 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## మహిళలకు మేలైన సేవలందిస్తున్న పాలనా సంస్కరణలు



**విజయవాడ, (పీఐబీ):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పాలన సంస్కరణలు పని చేస్తున్నమహిళలకు స్వాంతన కలిగిస్తున్నాయని కేంద్ర శాస్త్ర సాంకేతిక, భూ శాస్త్రం, సిబ్బంది వ్యవహారాలు, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అణుశక్తి మరియు అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన సంస్కరణల వల్ల మహిళా ఉద్యోగులకు అనేక ప్రయోజనాలు కలిగాయని అన్నారు. మహిళా సిబ్బంది కోసం సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న వివిధ చర్యలను డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు వివరించారు. కార్యక్రమాలు అమలు చేసేందుకు నోడల్ మంత్రిత్వ శాఖ వ్యవహరిస్తున్నదని మంత్రి తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో మహిళల సంఖ్యను ఎక్కువ చేయడానికి, పనిచేస్తున్న మహిళలకు వృత్తి కుటుంబ వ్యవహారాలు సమానంగా చూసుకునే వీలు కల్పించేందుకు డిఓపిటి కృషి చేస్తున్నాదన్నారు.

మహిళా ఉద్యోగులకు కల్పిస్తున్న సౌకర్యాలకు ఉదాహరణ చైల్డ్ కేర్ లీవ్ (సీసీఎల్) అని మంత్రి అన్నారు. మహిళా ఉద్యోగులకు 730 రోజుల సీసీఎల్ మంజూరు చేయడంతో పాటు అదనపు సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి వివరించారు. సీసీఎల్ లో ఉన్న ఉద్యోగిని సంబంధిత అధికారి నుంచి ముందుగా అనుమతి పొంది ముందుగానే కార్యాలయాన్ని వదిలి వెళ్ళే వెసులుబాటు కల్పించామన్నారు. సీసీఎల్ లో ఉన్నవారు సంబంధిత అధికారి నుంచి ముందస్తు అనుమతి పొంది సెలవు ప్రయాణ రాయితీ (ఎల్టీసీ ) సౌకర్యం కూడా పొందవచ్చు, సీసీఎల్ లో ఉన్న సిబ్బంది సంబంధిత అధీకృత అధికారుల నుంచి అనుమతులు పొంది విదేశీ ప్రయాణాలపై కూడా కొనసాగవచ్చు. అంతేకాకుండా, నియమం 43-C నిబంధనల ప్రకారం సీసీఎల్ పొందుతున్న ప్రభుత్వ ఉద్యోగి ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని సీసీఎల్ కనీస వ్యవధి 15 రోజుల నుంచి 5 రోజులకు ప్రభుత్వం తగ్గించింది అని మంత్రి వివరించారు. వికలాంగ పిల్లల విషయంలో 22 సంవత్సరాల పరిమితిని తగ్గించమని మంత్రి తెలిపారు.

అంగ వైకల్యం కలిగి ఉన్న మహిళా ఉద్యోగులకు 2022 జూలై 01 నుంచి నెలకు పిల్లల సంరక్షణ కోసం 3,000 రూపాయల చొప్పున ప్రత్యేక భత్యం మంజూరు చేస్తున్నామని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ఇది డీఏ 50% పెంపుతో 25% పెరుగుతుంది.

లైంగిక వేధింపులకు సంబంధించి విచారణ ఎదుర్కొంటున్న బాధిత మహిళా ప్రభుత్వోద్యోగి 90 రోజుల వరకు ప్రత్యేక సెలవు పొందే సదుపాయం కల్పించామని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. విచారణ పెండింగ్‌లో ఉన్న సమయంలో మంజూరు చేసే ఈ 90 రోజుల ప్రత్యేక సెలవులు బాధిత మహిళా ప్రభుత్వోద్యోగి సెలవు ఖాతా నుంచి మినహాయించరని స్పష్టం చేశారు.

గర్భంలోనే శిశువు చనిపోవడం లేదా జన్మించిన వెంటనే బిడ్డ చనిపోవడం వల్ల తల్లి జీవితంపై దీర్ఘకాల ప్రభావాన్ని చూపుతుందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. దీనిని గుర్తించిన ప్రభుత్వం శిశు మరణాల వల్ల మహిళలకు కలిగే మానసిక గాయాన్ని దృష్టిలో ఉంచుకుని పుట్టిన వెంటనే / చనిపోయిన వెంటనే బిడ్డ మరణించిన సందర్భంలో మహిళా ఉద్యోగికి 60 రోజులు ప్రత్యేక ప్రసూతి సెలవు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.

కోవిడ్ సమయంలో కూడా మహిళా అధికారులు మరియు సిబ్బందికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించామని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. వివిధ కార్యాలయం మెమోల ద్వారా రోస్టర్ / తప్పనిసరి హాజరు విధానాల నుంచి మినహాయింపు ఇచ్చామని ,గర్భిణులకు ఇంటి నుంచి పనిచేసే సౌకర్యం కల్పించామని అన్నారు.

పింఛనులు మరియు పెన్షనర్ల సంక్షేమ శాఖలో మహిళా-కేంద్రీకృత సంస్కరణలను వివరించిన డాక్టర్ జితేంద్ర సింగ్ ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వులను ప్రస్తావించారు. దీని ప్రకారం విడాకుల కోసం తల్లిదండ్రుల మరణం ముందు దరఖాస్తు చేసి తల్లిదండ్రుల మరణం తర్వాత డిక్రీ జారీ అయిన సందర్భంలో సదరు మహిళ కుటుంబ పెన్షన్ పొందడానికి అర్హత పొందుతుంది. అదేవిధంగా, ఎన్పీఎస్ ప్రకారం ఆచూకీ లభించని ఉద్యోగుల కుటుంబాలు ఇప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన 6 నెలల లోపు కుటుంబ పెన్షన్ పొందడానికి అర్హత కలిగి ఉంటారు. 7 సంవత్సరాల వరకు వేచి చూసి ఉద్యోగి మరణించాడన్న నిర్ణయం తీసుకోవడానికి ప్రస్తుతం వేచి ఉండాల్సిన అవసరం ఉండదు అని డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు. 7 సంవత్సరాల సర్వీసు పూర్తి కాకముందే

(మిగతా 2లో)

## తెలుగు రాష్ట్రాలకు త్వరలో మరిన్ని వందేభారత్ రైళ్లు



**న్యూఢిల్లీ:** తెలుగు రాష్ట్రాలకు మరో తీపికబురు చెప్పారు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్. వందేభారత్ సిరీస్ లో భాగంగా మరిన్ని రైళ్లు త్వరలో తెలుగు రాష్ట్రాలకు రానున్న విషయాన్ని ఆయన వెల్లడించారు. ఇప్పటివరకు సీటింగ్ వందే భారత్ రైళ్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. దీంతో.. తెల్లవారుజామున మొదలయ్యే ఈ సర్వీసు.. రాత్రి అయ్యేసరికి తమ గమ్యస్థానానికి చేరుకునేలా ప్లాన్ చేయటం తెలిసిందే. అంటే ఉదయాన్నే బయలుదేరి.. గమ్యస్థానానికి చేరి.. అక్కడి నుంచి మళ్లీ ప్రయాణం మొదలు పెట్టి.. ఎక్కడైతే రైలు బయలుదేరిందో అక్కడికి చేరుకునేలా ప్లాన్ చేయటం తెలిసిందే.ఇటీవల స్లీపర్ బెర్తులతో కూడిన వందే మెట్రో రైలు డిజైన్ పూర్తి అయ్యిందని.. త్వరలోనే వాటి ఉత్పత్తి ప్రారంభించనున్నట్లు చెబుతున్నారు. మొత్తంగా మరో ఆరు నెలల కంటే తక్కువ కాలంలోనే ఈ బెర్తు రైళ్లు అందుబాటులోకి రానున్న విషయాన్ని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం సికింద్రాబాద్ నుంచి విశాఖ పట్నంకు ఉన్న వందే భారత్ ట్రైన్ రానున్న రోజుల్లో సికింద్రాబాద్ నుంచి బెంగళూరు సికింద్రాబాద్ నుంచి తిరుపతి సికింద్రాబాద్ నుంచి విజయవాడలకు వందే భారత్ ట్రైన్లను తీసుకురానున్నట్లు పేర్కొన్నారు.మూడేళ్లలో 475 వందే భారత్ రైళ్లను తీసుకురావాలన్న ప్రయత్నం ప్రస్తుతానికి ఎనిమిది రైళ్లు పట్టాలెక్కాయి. దేశంలో మొత్తం 75 నగరాల్ని వందే భారత్ రైళ్లతో అనుసంధానిస్తారు. ఇందులో భాగంగా ప్రస్తుతానికి 30 నగరాలు పూర్తి అయ్యాయి.ప్రతి పది రోజులకు ఒక కొత్త సర్వీసును తీసుకొచ్చేలా తాము ప్లాన్ చేస్తున్నట్లు కేంద్ర మంత్రి చెప్పుకొచ్చారు. ఈ నెలాఖరులో అంటే.. రిపబ్లిక్ డేకు ఒకట్రెండు రోజుల ముందు మరో వందే భారత్ రైలును ప్రారంభించనున్నారు.మొదటి విడతలో తెలుగు రాష్ట్రాలకు వందే భారత్ రైళ్లు వచ్చే వీల్లేదు. రెండో దశలో మాత్రం తెలంగాణ.. ఏపీలోని అన్ని ప్రధాన నగరాలను వందే భారత్ తో అనుసంధానం చేయనున్నారు. అయితే.. వందే భారత్ రైళ్ల వేగ సామర్థ్యం గంటకు 130 కిలోమీటర్లు ఉన్నప్పటికి.. ఇప్పుడు 110 కిలోమీటర్ల వేగంతోనే వెళ్లనుంది.అయితే.. ట్రాక్ సామర్థ్యాన్ని పెంచటం ద్వారా రానున్న ఏడాది.. ఏడాదిన్నర కాలంలో గంటకు 160కి.మీ. ప్రయాణించేలా ప్లాన్ చేస్తున్నారు. మొత్తంగా రానున్న రోజుల్లోమరిన్ని వందే భారత్ రైళ్లు తెలుగు రాష్ట్రాలకు రానున్నాయన్న తీపికబురు కేంద్ర రైల్వే మంత్రి నుంచి రావటం కాస్తంత ఊరటనిచ్చే అంశంగా చెప్పక తప్పదు.

## ఏపీ హైకోర్టు ఆదేశాలను సుప్రీంలో సవాల్ చేసిన ఏపీ ప్రభుత్వం



**అమరావతి:** ఏపీ ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 1పై చెలరేగిన రాజకీయ దుమారం ఇంకా తగ్గట్లేదు. ఈ జీఓను ఏపీ హైకోర్టు సస్పెండ్ చేసినప్పటికీ- దీనిపై వివాదం కొనసాగుతూనే ఉంది. ఈ జీఓను విడుదల చేయడానికి గల కారణాలను అటు ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం, అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరిస్తోన్నప్పటికీ ప్రతిపక్ష పార్టీలు లెక్క చేయట్లేదు. జీఓను జారీ చేయడాన్ని తప్పుపడుతూనే ఉన్నారు. కాపీలను భోగి మంటల్లో వేసి తగులబెట్టి- తమ నిరసన సైతం తెలియజేశారు.

తెలుగుదేశం పార్టీకి చెందిన ఉరవకొండ శాసన సభ్యుడు పయ్యావుల కేశవ్ ఈ జీఓపై విమర్శలు సంధించారు. దేశ రాజధానిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. జీఓను తప్పుపట్టారు. ఢిల్లీ నడిబొడ్డున స్వయానా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. ఎలాంటి ఆంక్షలు లేకుండా రోడ్ షో నిర్వహించగలిగారని, ఏపీలో మాత్రం అలాంటి పరిస్థితులు లేవని అన్నారు. నగరాల్లో కాదు కదా.. కనీసం మారుమూల గ్రామాల్లో కూడా రోడ్ షో చేసే స్వేచ్ఛను కోల్పోయామని ఆయన విమర్శించారు.

తెలుగుదేశం పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు- నెల్లూరు జిల్లా కందుకూరు, గుంటూరుల్లో నిర్వహించిన రోడ్ షో, బహిరంగ సభల్లో సంభవించిన తొక్కిసలాటలో ఏకంగా 11 మంది దుర్మరణం పాలైన నేపథ్యంలో- అలాంటి సంఘటనలు మళ్లీ చోటు చేసుకోకుండా హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన జీఓ ఇది. దీన్ని సవాల్ చేస్తూ ఏపీ హైకోర్టులో పిటీషన్లు దాఖలయ్యాయి. ఏపీ హైకోర్టు ధర్మాసనం వాటికి అనుకూలంగా మధ్యంతర తీర్పు వెలువడించింది. ఈ నెల 23వ తేదీ వరకు ఈ జీఓను సస్పెండ్ చేసింది.

ఈ పరిణామాల మధ్య జగన్ ప్రభుత్వం కీలక నిర్ణయాన్ని తీసుకుంది. ఏపీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై అప్పీల్ కు వెళ్లింది. దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. సుప్రీంకోర్టులో పిటీషన్ ను దాఖలు చేసింది. ప్రభుత్వ తరఫు న్యాయవాది ఈ మేరకు పిటీషన్

(మిగతా 2లో)

## 2023 సంవత్సరం తమకు ఎంతో కీలకం: జేపీ నడ్డా



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశాలు జరుగుతున్నాయి. జేపీ నడ్డా అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశాలకు 35 మంది కేంద్ర మంత్రులు, 12 మంది ముఖ్యమంత్రులు, ఐదుగురు డిప్యూటీ సీఎంలు, అన్ని రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులు, 19 మంది మాజీ ముఖ్యమంత్రులు, 12 మంది మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రులతో సహా 350 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మెగా రోడ్ షో నిర్వహిస్తూ సమావేశాలు జరుగుతున్న ప్రదేశానికి చేరుకున్నారు. రోడ్ షో లో బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సమావేశంలో ప్రారంభోపన్యాసం చేసిన జేపీ నడ్డా 2023 సంవత్సరం తమకు ఎంతో కీలకమన్నారు. ఈ ఏడాది జరగబోయే 9 రాష్ట్రాల ఎన్నికల్లో విజయఢంకా మోగించాలని బీజేపీ కార్యవర్గానికి పిలుపునిచ్చారు. 9 రాష్ట్రాల ఎన్నికల్లో ఎక్కడ బీజేపీ ప్రభుత్వం లేదో అక్కడ కమల వికాసం జరిగేలా ప్రజల హృదయాలను గెలుచుకునేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బీజేపీ ఇప్పటివరకూ 1,30,000 పోలింగ్ బూత్‌లకు చేరుకుందని, బలహీనంగా ఉన్న 72 వేల పోలింగ్ బూత్‌లను బలోపేతం చేసుకోవాలని నడ్డా చెప్పారు.రెండు రోజుల పాటు జరిగే జాతీయ కార్యవర్గ సమావేశాల్లో అనేక అంశాలపై తీర్మానాలు చేస్తారు. 2023లో జరిగే 9 రాష్ట్రాల ఎన్నికలతో పాటు 2024లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు కూడా ఈ సమావేశాల్లో మెగా ప్లాన్ సిద్ధం చేస్తారు. దేశం నలుమూలల నుంచీ ప్రతినిధులు రావడంతో దాదాపు ప్రతి రాష్ట్రంలోనూ పార్టీ ప్రస్తుత పరిస్థితిపై లోతుగా చర్చిస్తారు. బలహీనతలు అధిగమిస్తూ పార్టీని బలోపేతం చేసుకునే దిశగా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మరోమారు సొంతంగా అధికారంలో వచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చిస్తారు. గత రెండు పార్లమెంట్ ఎన్నికల్లో గెలవలేకపోయిన లోక్‌సభ నియోజకవర్గాల్లో గెలుపు సాధించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చిస్తారు. మెగా ప్లాన్ రూపొందిస్తారు. కేంద్రంలో బీజేపీని ముచ్చటగా మూడోసారి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కమలనాథులు పావులు కదుపుతున్నారు.

## పట్టాలు తప్పిన అరకు ట్రైన్





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం-కిరండూల్ రైలుకు చెందిన జనరల్ సెకండ్ క్లాస్ కోచ్ (రైలు వెనుక నుండి 6వది) కొత్తవలస-అరకు సెక్షన్‌లోని శివలింగపురం స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పింది. ఆ కోచ్‌లోని ప్రయాణీకులందరినీ ఇతర కోచ్‌లకు తరలించగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. DRM అనుప్ సత్పతి అధికారుల బృందంతో కలిసి యాక్సిడెంట్ రిలీఫ్ మెడికల్ ట్రైన్‌లో పునరుద్ధరణ పనులను పర్యవేక్షించడానికి స్థలానికి చేరుకున్నారు. పట్టాలు తప్పిన కోచ్‌ను విడిచిపెట్టిన తర్వాత, మిగిలిన ప్రయాణీకులందరితో మిగిలిన రైలు ముందుకు ప్రయాణానికి బయలుదేరింది.

## వందేభారత్ రూపకర్త సుధాంశు మణి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అది 2016వ సంవత్సరం. సాధారణంగా, పదవీ విరమణ సమయంలో, చివరి 2 సం.లలో తనకు అనువైన ప్రాంతంలో తేలికైన బాధ్యత గల పోస్టింగ్ పొంది ప్రశాంతంగా రిటైర్ అవ్వడానికి లేదా చివరి రోజుల్లో బాగా డబ్బు సంపాదించ గలిగే పోస్టు కోసం అందరు ఉద్యోగస్తులు ప్రయత్నిస్తారు. అయితే దీనికి భిన్నంగా ఒక రైల్వే జనరల్ మేనేజర్ గారు హోదా, పరపతి, డబ్బు వచ్చే జోనల్ హెడ్ పోస్ట్ కాదని, ICF అంటే ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (రైల్వే కోచ్ లు తయారు చేసే ప్రభుత్వ సంస్థ) జనరల్ మేనేజర్ గా వేయమని అధికారులను అడిగారు.

ఈ పోస్టింగ్ ఎందుకు? మీ ఉద్దేశం ఏమిటి అని రైల్వే బోర్డు ఛైర్మన్ అతనిని అడిగారు.

ఆయన తాను రిటైర్ అయ్యే లోగా తన దేశం కోసం ఒక సెమీ-హై స్పీడ్ రైలును తయారు చేయాలనుకుంటున్నట్లు చెప్పాడు. స్పానిష్ దేశానికి చెందిన టాల్గో కంపెనీకి చెందిన రైలు కోచ్‌లు గంటకు 180కిమీల వేగంతో పరిగెత్తడంపై దేశంలో చర్చ జరుగుతున్న కాలం అది. దాని ట్రయల్ విజయవంతమైంది, అయితే ఆ కంపెనీ 10 కోచ్‌ల రేక్ సప్లై కోసం సుమారు రూ. 250 కోట్లు అడుగుతోంది మరియు దాని సాంకేతికత మనకు బదిలీ చేయాలి అని ఒప్పందంపై ఆ కంపనీ సంతకం చేయడానికి కూడా ఇష్టపడలేదు.

అటువంటి పరిస్థితిలో, ఈయన తన దేశంలో టాల్గో కంటే మెరుగైన రైలును స్వదేశీ సాంకేతికతతో దానిలో సగం కంటే తక్కువ ఖర్చుతో తయారు చేయాలని నిర్ణయించుకున్నాడు.

రైల్వే బోర్డు ఛైర్మన్ అడిగారు: "మీరు ఖచ్చితంగా విశ్వాసంతో ఉన్నారా? మనం దీన్ని తయారు చేయగలమా?"

'అవును అండి. ఖచ్చితంగా తయారు చేయగలం "అని ఆ ఇంజనీర్ హామీ ఇచ్చాడు. (హామీ ఇవ్వడమే కాదు తన డ్రీమ్ ప్రాజెక్ట్ కోసం, మధ్యలో పుల్లలు వేసే అధికారుల వల్ల రైల్వే బోర్డ్ వారిని కాళ్ళు పట్టుకుని బతిమాలినంత పని చేయవలసి వచ్చింది అని ఆయన చెప్పారు.)

"దీని రీసెర్చ్ మరియు డెవలప్మెంట్ కోసం ఎంత డబ్బు అవసరం?"

'కేవలం 100 కోట్లు చాలు సార్."

సరే! అతనిపై నమ్మకం ఉంచిన రైల్వే బోర్డ్ అతనికి ఐసీఎఫ్‌లో జనరల్ మేనేజర్ గా వేసి ఈ బాధ్యత ఇచ్చింది మరియు 100 కోట్లు బడ్జెట్ ఇచ్చింది.

అంతే ! ఆ అధికారి హడావుడిగా రైల్వే ఇంజనీర్ల బృందాన్ని తయారుచేసుకుని ఈ ఇంజన్ నిర్మాణ పనిలో నిమగ్నమయ్యారు.

18 నెలలు అవిశ్రాంతంగా శ్రమించి తయారు చేసిన ఈ ప్రత్యేకమైన ఇంజన్

(మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

### మహిళలకు మేలైన సేవలందిస్తున్న పాలనా సంస్కరణలు

ప్రభుత్వోద్యోగి మరణించిన సందర్భంలో కూడా మొదటి 10 సంవత్సరాలకు చివరి వేతనంలో 50% మరియు ఆ తర్వాత చివరి వేతనంలో ఏ 30% చొప్పున కుటుంబ పెన్షన్‌ను పెంచాలని కూడా నిర్ణయించామని మంత్రి తెలిపారు.

### ఏపీ హైకోర్టు ఆదేశాలను సుప్రీంలో సవాల్ చేసిన ఏపీ ప్రభుత్వం

దాఖలు చేసినట్లు సమాచారం అందింది. సుప్రీంకోర్టు ఈ పిటీషన్ ను విచారణకు స్వీకరించింది.

### వందేభారత్ రూపకర్త సుధాంశు మణి

లేని రైలునే" వందే భారత్" రేక్ అని ప్రస్తుతం పిలుస్తున్నాం. అయితే దీనిని ముందుగా 'రైలు 18' అని పిలిచేవారు.

మరి ఈ 16 కోచ్‌ల కొత్త "రైలు-18" తయారీకి ఎంత ఖర్చయిందో తెలుసా?

కేవలం ?97 కోట్లు మాత్రమే. టాల్గో కేవలం 10 కోచ్‌ల రైలు కోసం 250 కోట్లు అడిగింది. అంటే 16కోచ్ ల వందే భారత్ దిగుమతి చేసుకుంటే ?400 కోట్లు అయ్యేది. మరి వందే భారత్ కేవలం ?100కోట్లలో తయారు అయిపోతోంది.

ఈ "రైలు-18" భారతీయ రైల్వే యొక్క అద్భుతమైన చరిత్రలో అత్యంత అరుదైన వజ్రం. దీని ప్రత్యేకత ఏమిటంటే, ప్రతి కోచ్‌కి ఒక మోటారు ఉంటుంది. ప్రతీ కంపార్ట్‌మెంట్ స్వయం చోదకమైనది అంటే సెల్ఫ్ ప్రొపెల్లింగ్, కాబట్టి ఈ రైలు లాగడానికి ఎటువంటి ఇంజిన్ అవసరం లేదు.

రెండేళ్లలో సిద్ధం చేసిన తొలి "రైల్-18" రేక్‌ను "వందే భారత్" రైలు పేరుతో వారణాసి - న్యూఢిల్లీ మధ్య నడిపారు.

ఇంతకీ ఆ అధికారి పేరు చెప్పలేదు కదూ! అతనే శ్రీ సుధాంశు మణి.

అతను 2018లో పదవీ విరమణ చేశాడు. ప్రస్తుతం లక్నోలో నివసిస్తున్నారు.

ఈ వందే భారత్ వంటి అద్భుతమైన విజయాన్ని సాధించినందుకు ఈ దేశం నుండి ఎవరూ అతన్నీ, అతని జట్టును వెన్ను తట్టలేదు. కానీ, ఇటీవల అదే వందే భారత్ గేదెను ఢీకొన్నప్పుడు, దాని ముందు భాగం దెబ్బతిన్నప్పుడు, చాలా మంది ఈ రైలు డిజైన్‌ను విపరీతంగా విమర్శించడం ప్రారంభించారు. ఈ మధ్య ఒక ఇంటర్వ్యూలో లో మణి వందే భారత్ రైలు గురించి ఇలా వివరించారు:

1. ఈ ట్రైన్ పూర్తి భారతీయ సాంకేతిక పరిజ్ఞానంతో కేవలం 18 నెలలోనే దేశంలో తయారు చేయబడ్డ మొట్ట మొదటి సెమి హై స్పీడ్ రైలు.

2. ఇలా భారత్ లోనే పూర్తిగా తయారు అయ్యే రైలు చేద్దాం అని మేం ఎప్పటి నుండో అనుకుంటున్నాం. కానీ, అధికారుల అలసత్వం, విదేశాల నుండి దిగుమతుల మీద యావ మా ప్రయత్నాన్ని ముందుకు జరగనీయ లేదు.

3. మేం తయారు చేసిన ప్రస్తుత లేటెస్ట్ మోడల్ గంటకు 180కి.మీ గరిష్టంగా వెళ్ళ గలవు.. రాబోయే మోడల్స్ లో స్పీడ్ ఇంకా పెంచ వచ్చు అయితే ప్రస్తుత మన ట్రాక్స్ అంత వేగం తట్టుకోలేవు. దీని పూర్తి సౌలభ్యం ప్రయాణీకులు అనుభవించాలి అంటే కనీసం కొన్ని ముఖ్య రూట్లలో ట్రాక్ మార్చాలి.

4. ఇది ప్రస్తుతం ఉన్న ఎక్స్‌ప్రెస్ ట్రైన్స్ స్థానంలో ట్రాక్ సామర్థ్యం బట్టి 130కి.మీ. పైగా వేగంతో నడపవచ్చు. ఇంధన సామర్థ్యం వల్ల వీటిని ప్రస్తుతం ఉన్న రాజధాని, శతాబ్ది, వంటి రైళ్ల స్థానంలో నడపవచ్చు.

5. వందే భారత్ ట్రైన్ ని గేదెలు గుద్దుకోవడం, డేమేజి గురించి మాట్లాడుతూ, ప్రస్తుత ట్రైన్స్ లో ముందు భాగం ఫ్లాట్ గా వుండే భారీ ఇంజిన్, దానిని జంతువులు ఢీ కొట్టినా ప్రయాణీకులకు ఇంపాక్ట్ తెలియకుండా ఉండడానికి బలమైన ఇనుప గార్డ్ ఉంటోంది.

కానీ వందే భారత్ ట్రైన్ కి ముందు భారీ ఇంజిన్ ప్రత్యేకంగా ఉండదు. ఇంధన పొదుపు కోసం, లుక్ కోసం ట్రైన్ ముందు భాగం ఏరో డైనమిక్ డిజైన్ పెట్టాం. ముందు భాగంలో మొదట వుండే కోచ్ లో కంట్రోల్ పేనల్ వెనుకనే ప్రయాణీకులు వుంటారు. అంటే ఏదైనా జంతువుని ట్రైన్ ఢీ కొడితే ఆ ఇంపాక్ట్ నేరుగా ప్రయాణీకులకు తగిలి ప్రమాదం ఏర్పడవచ్చు..అందుకని మొదటి కోచ్ ముందు కొంత భాగం ఇంపాక్ట్ బాగా తగ్గించే ఫైబర్ మెటీరియల్ ఉపయోగించాము. దీని వల్ల ట్రైన్ కొంత డేమేజి అయినా ప్రయాణీకులు భద్రత బాగుంటుంది. చిన్న ఖర్చుతో ట్రైన్ వెంటనే రిపేర్ చేయవచ్చు.

ఆయన మాట్లాడుతూ యూరోప్ లో 160 కి.మీ హైస్పీడ్ రైళ్లు ఎలివేటెడ్ కారిడార్ల మీద నడుపుతారు, అవి లేని చోట్ల ట్రాక్ కి రెండువైపులా ఫెన్సింగ్ ఉంటుంది, ప్రజలు కూడా తమ పశువులను బాధ్యతగా చూసుకుంటారు కాబట్టి అక్కడ హై స్పీడ్ ట్రైన్స్ కి జంతువులు ఢీ కొట్టే బెడద తక్కువ అని అన్నారు. మన దేశంలో కూడా అటువంటి సదుపాయాలు వచ్చాక దీని ముందు వైపు డిజైన్ మార్పు గురించి ఆలోచించవచ్చు అని చెప్పారు.

ఏది ఏమైనా రాబోయే రోజుల్లో హై స్పీడ్ ట్రైన్స్ నిర్మాణానికి విదేశాలు మీద ఆధార పడకుండా స్వదేశీ పరిజ్ఞానం తో సెల్ఫ్ ప్రొపెల్లింగ్ రైల్వే రేక్ నిర్మాణానికి ధైర్యం చేసిన మణి గారు అభినందనీయులు.

# ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వార్షిక ఆదాయ అవసరాలపై ప్రజాభిప్రాయ సేకరణ

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణను స్థానిక సూపెరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్, విద్యుత్ భవన్, రాజమహేంద్రవరం వారి కార్యాలయం మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, రాజమహేంద్రవరం, కాకినాడ, జగ్గంపేట, రామచంద్రపురం, అమలాపురం, మరియు రంపచోడవరం కార్యాలయములలో ఈ నెల 19, 20 మరియు 21 తేదీల్లో నిర్వహించటం జరుగుతుంది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరుగుతుంది.



మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రజాభిప్రాయ సేకరణలో విద్యుత్ నియంత్రణ మండలి ప్రతిరోజు అన్ని డిస్కంల టారిఫ్ ఫైలింగ్ కు సంబంధించిన సూచనలు అభ్యంతరాలు వినడం జరుగుతుంది. విశాఖపట్నం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగే ఈ కార్యక్రమం ఆయా తేదీల్లో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంట వరకు అలాగే మధ్యాహ్నం 02:00 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు నిర్వహిస్తారని, ఈ ధరలపై సందేహాలు, సలహాలు సూచనలు ఇచ్చేందుకు వినియోగదారులెవరైనా పాల్గొనవచ్చునని, ఈ మేరకు రిజిస్ట్రేషన్ కొరకు స్థానిక విద్యుత్ సర్కిల్ కార్యాలయములో లేదా ఏదైనా సమీప విద్యుత్ డివిజన్ కార్యాలయములలో సంప్రదించాలని కోరటమైనది. ప్రతిరోజు ముందుగా నమోదు చేసుకున్న వినియోగదారుల అభ్యంతరాలు విన్న తరువాత విద్యుత్ నియంత్రణ మండలి అనుమతితో నమోదు చేసుకోని వినియోగదారుల అభ్యంతరాలు వినడం జరుగుతుంది అని తెలియపరచుచున్నాము.

ఫ్రీ టెస్టులు, ఫ్రీ ట్రీట్మెంటులు, ఫ్రీ ప్రొసీజర్లు, ఫ్రీ సర్జరీలు...

GSL మెడికల్ కాలేజి & జనరల్ హాస్పిటల్

NH 16, లక్ష్మీపురం, రాజానగరం వద్ద, తూర్పుగోదావరి జిల్లా



పిల్లలకు ట్రీట్మెంట్లు, సర్జరీలు అవసరమా?
GSL పీడియాట్రిక్స్ : ఫోన్ 9966394281

పిల్లలకు రక్తపరీక్షలు, అల్ట్రా సౌండ్ , ఎక్స్ రే, CT స్కాన్ పరీక్షలు. నియోనాటల్ ICU కేర్, పీడియాట్రిక్ ICU కేర్, ఇమ్యునైజేషన్ సర్వీసెస్, పిల్లల సర్జరీలు ఉచితం. ఈ విభాగంలో మందులు కూడా ఉచితంగాఇవ్వబడును.



ఎముకలు, కీళ్ళు, కండరాల సమస్యలా?
GSL ఆర్థోపెడిక్స్ : ఫోన్ 9490465436

కీళ్ళనొప్పులు, నడుమునొప్పి, మెడనొప్పి, సర్వైకిల్ స్పాండిలైటిస్, రొమటాయిడ్ ఆర్థ్రైటిస్, కండరాలసమస్యలు, వెన్నెముక సర్జరీలు, అరిగిన కీళ్ళకు జాయింట్ రిప్లేస్మెంట్ విరిగిన ఎముకలు, లెగమెంట్ ఇంజూరీస్ కి ఆర్థోస్కోపిక్ సర్జరీ , పరీక్షలు, చికిత్సలు, (ఇంప్లాంట్ మరియుమందులు తప్ప) సర్జరీలు ఉచితం



ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులా?
GSL పల్మనాలజి : ఫోన్ 6300325038

ఉబ్బసం(ఆస్తమా), క్షయ(టిబి), ఊపిరితిత్తులకు సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధులు(సిఒపిడి) నిర్ధారణకుచాతి ఎక్స్ రే, పిఎఫ్ టి, సిటి స్కాన్ రక్తపరీక్షలు ఉచితం. కన్సల్టేషన్, ట్రీట్ మెంట్ ఉచితం

ఇది అందరికీ వైద్య సేవలు ఉచితంగా అందించే GSL ప్రోగ్రామ్
ఈసారి 31-1-2023 వరకూ పీడియాట్రిక్స్ పల్మనాలజీ ఆర్థోపెడిక్స్ విభాగాల్లో స్పెషల్ ఫ్రీ కేంప్
మందులు, ఇంప్లాట్లు మినహా ఆరోగ్యశ్రీ కార్డులు లేనివారికి కూడా పరీక్షలు చికిత్సలు ఉచితం.
కన్సల్టేషన్ ఫీజు, బెడ్ చార్జీలు లేవు.

Issued by GSL Communications in Public Intrest

పంచాంగం

బుధవారం 18-01-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం హేమంత రుతువు
పుష్య మాసం

తిథి : బ. ఏకాదశి ఉ. 11.40
నక్షత్రం : అనూరాధ ప. 01.46
వర్జ్యం : రా. 07.06 ల 08.38 వ



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

### 5 స్టార్ హొటల్‌కే టోకరా.. రూ.23 లక్షలు కట్టకుండా పరారీ

దేశ రాజధాని దిల్లీలో ఓ కేటుగాడి ఘరానా మోసం వెలుగుచూసింది. అరబ్ దేశస్థుడిని అని, రాజ కుటుంబం వద్ద పనిచేస్తానని చెప్పి నమ్మించి 5 స్టార్ హొటల్‌కే టోకరా వేశాడో వ్యక్తి. సకల సౌకర్యాలు, రాజభోగాలు, పూటకో విందు భోజనం వంటి సౌకర్యాలనూ అనుభవించి చివరకు రూ.23లక్షలు కట్టకుండా అదృశ్యమయ్యాడు. వ్యక్తి మాటతీరు వేషధారణ, భాషను చూసి హొటల్ సిబ్బంది సైతం నిజమేనని నమ్మారంటే బాబు ఎలా యాక్ట్ చేశాడో అర్థమవుతుంది.

షరీఫ్ అనే ఓ వ్యక్తి దిల్లీలోని లీలా ప్యాలెస్ 5 స్టార్ హొటల్‌లోని ఓ గదిలో గతేడాది ఆగస్టు 1న దిగాడు. తాను అబుదాబి రాజ కుటుంబానికి చెందిన షేక్ బిన్ జాయేద్ అల్ నహ్యాయ్ వద్ద పనిచేస్తున్నానని అక్కడి వారిని నమ్మించాడు. అందుకోసం బిజినెస్ కార్డు, యూఏఈలో నివాస గుర్తింపును సైతం చూపించాడు. అక్కడి సిబ్బందికి ఏమాత్రం అనుమానం కలగకుండా అప్పుడప్పుడూ యూఏఈ విశేషాలు, జీవన శైలి గురించి మాట్లాడేవాడు. నవంబరు 20 వరకు హొటల్‌లో గడిపాడు. మొత్తం రూ.35 లక్షల బిల్లుకు గానూ రూ.11లక్షలు మాత్రమే చెల్లించాడు. మధ్యలో రూ.20లక్షలకు గానూ చెక్ ఇచ్చాడు. నవంబర్ 20న ఎవరికీ చెప్పకుండా అక్కడి నుంచి జారుకున్నాడు. తీరా షరీఫ్ ఇచ్చిన చెక్ బౌన్స్‌కావడంతో అక్కడి సిబ్బంది కంగుతిన్నారు. దీనిపై తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. హొటల్ బిల్లు ఎగ్గొట్టడమే కాకుండా.. హొటల్‌లోని విలువైన సామగ్రిని సైతం ఎత్తుకెళ్లినట్లు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. అతడు చూపించిన గుర్తింపు కార్డులన్నీ పోలీసుల విచారణలో ఫేక్ అని తేలింది. ఆ వ్యక్తి ఎవరో తెలుసుకోవటం కోసం పోలీసులు సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు.

### ఫొటో దిగడానికి వందే భారత్ రైలెక్కిన వ్యక్తి.. డోర్లు మూసుకోవడంతో చిక్కులు..!

రాజమహేంద్రవరంలో.. ఫొటో దిగేందుకు వందే భారత్ రైలెక్కిన వ్యక్తికి ఊహించని అనుభవం ఎదురైంది. రైలు బయలుదేరాల్సిన సమయంలో డోర్లు మూసుకోవడంతో ఆ వ్యక్తి అందులోనే ఉండిపోయాడు. తర్వాత స్టేషన్ విజయవాడలోనే రైలు ఆగుతుందని.. అప్పటి వరకు తలుపులు తెరుచుకోవని సిబ్బంది చెప్పడంతో ఆ వ్యక్తి బిత్తరపోయాడు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

### కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వ్యక్తికి జిల్లా కలెక్టర్ చేయూత



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కోటనందూరు మండలం, ఎస్ ఆర్ పేటకు చెందిన అన్నంరెడ్డి రాము సంవత్సర కాలం నుండి కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నర్సీపట్నం పర్యటన సందర్భంగా ఆయనను కలిసి తన సమస్యను వివరించి ఆదుకోవాలని అభ్యర్థించాడు. రాము నిస్సహాయ పరిస్థితికి చలించిన ముఖ్యమంత్రి అతనికి వైద్య సహాయం అందించాల్సిందిగా కాకినాడ జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఈమేరకు మంగళవారం రాము జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లాను కలువగా, కోటనందూరు మెడికల్ ఆఫీసర్, డియంహెచ్‌ఓ లతో అతని చికిత్స నిమితం అవసరమైన ఏర్పాట్లు పై చర్చించి సత్వరం కోలుకునేలా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అతని చికిత్సకు అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం తరపున అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భరోసా కల్పించారు.

తన సమస్యపై వెంటనే స్పందించిన గౌరవ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి కి , జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా కు ఆనంద భాష్పాల తో రాము ధన్యవాదాలు తెలిపారు.

విశాఖ సమాచారమ్

బుధవారం 18-01-2023

## సంక్రాంతి - అయిదు కథలు

సంక్రాంతి అనగానే సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే రోజు అని చాలామందికి తెలుసు. కానీ ఈ పండుగలో అంతకుమించిన ప్రత్యేకతలు చాలానే ఉన్నాయి. అవేంటో మీరే చూడండి...

పూర్వం సగరుడు అనే రాజు ఉండేవాడు. ఆయనకు అరవైవేల మంది కొడుకులు.

వీళ్లంతా ఓసారి కపిలముని ఆశ్రమంలోకి ప్రవేశించి, ఆయన తపస్సుని భంగం చేశారు. దాంతో కపిలముని వాళ్లందరినీ బూడిదగా మార్చేశాడు. ఆ బూడిద కుప్పల మీద గంగ ప్రవహిస్తే కానీ, వారి ఆత్మశాంతించదని తెలుస్తుంది. ఆకాశంలో ఉండే గంగని ఎవరూ నేల మీదకి తేలేకపోయారు. సగరుడి వంశంలో పుట్టిన భగీరథుడు

ఈ పని చేయగలిగాడు. ఆయన తపస్సుకి మెచ్చి సంక్రాంతి రోజునే గంగమ్మ నేల మీద అవతరించిందట!

సంక్రాంతి గంగిరెద్దుల వెనుక కూడా ఓ కథ ఉంది. పూర్వం గజాసురుడు అనే రాక్షసుడు ఉండేవాడు. శివుడు తన కడుపులో ఉండేలా ఆ గజాసురుడు వరాన్ని కోరుకున్నాడు.

శివుని బయటకు రప్పించేందుకు విష్ణుమూర్తి ఓ ఉపాయం ఆలోచించాడు. దేవతలంతా తలా ఓ వాయిద్యాన్నీ పట్టుకుని, నందికితో కలిసి గజాసురుడి దగ్గరకు బయల్దేరారు. వీళ్ల ప్రదర్శనకు మెచ్చుకున్న గజాసురుడు ఏదన్నా వరాన్ని కోరుకొమ్మని అడిగాడు. ఇంకేముంది! తన పొట్టలో ఉన్న శివుడిని బయటకు పంపమని వరాన్ని అడిగేశారు. అలా ఆనాడు శివుని పొందేందుకు చేసిన హడావుడే, ఇప్పటి గంగిరెద్దుల సంప్రదాయానికి నాంది అని చెబుతారు.

కనుమ రోజు పశువులని పూజించడం వెనుక కూడా ఓ కథ వినిపిస్తుంది. ఒకసారి శివుడు నందిని పిలిచి 'భూలోకంలో అందరూ రోజూ ఒంటికి నూనె పట్టించి స్నానం చేయాలి, నెలకి ఓసారే ఆహారం తీసుకోవాలి' అని చెప్పి రమ్మన్నాడు.

కానీ నంది అయోమయంలో 'రోజూ ఆహారం తీసుకోవాలి, నెలకి ఓసారి నూనె పట్టించి స్నానం చేయాలి' అని చెప్పిందట. దాంతో కోపం వచ్చిన శివుడు. 'ప్రజలు రోజూ తినాలంటే చాలా ఆహారం కావాలి. ఆ ఆహారాన్ని పండించేందుకు నువ్వే సాయపడాలి' అని శపించాడు.

అప్పటి నుంచి ఎద్దులు, వ్యవసాయంలో సాయపడుతున్నాయట.

కనుమ రోజు పశువులని సాక్షాత్తు నందీశ్వరులుగా భావించి పూజిస్తుంటారు.

సంక్రాంతికి గాలిపటాలు ఎగరేస్తాం కదా! దీనికి కూడా ఓ కథ చెబుతారు. సంక్రాంతితో ఉత్తరాయణ పుణ్యకాలం మొదలవుతుందట. ఇది దేవతలకు పగలు అని నమ్మకం. దేవతలంతా ఈ కాలంలో ఆకాశంలో విహరిస్తారట. దేవతలకి స్వాగతం పలికేందుకు, వారి దృష్టిని ఆకర్షించేందుకు గాలిపటాలు ఎగరేయాలని చెబుతారు.

సంక్రాంతితో పాటు ఇంటింటా అడుగుపెట్టే హరిదాసుకి కూడా ఓ ప్రత్యేకత ఉంది. సంక్రాంతికి సాక్షాత్తు ఆ శ్రీకృష్ణుడే, హరిదాసు రూపంలో మన ఇంటికి వస్తాడట. ఆయన తల మీద ఉండే పాత్ర, ఈ భూమికి చిహ్నమని చెబుతారు.

అందుకే ఆ పాత్రని హరిదాసులు నేల మీద పెట్టరు. భిక్ష పూర్తయ్యి ఇంటికి చేరుకున్నాకే దాన్ని కిందకి దించుతారు. ఇవండీ సంక్రాంతి గురించి ఓ అయిదు కథలు. ఇంకా గొబ్బెమ్మలు దగ్గర నుంచి భోగిపళ్ల వరకు... సంక్రాంతిలో కనిపించే ప్రతి ఆచారానికీ ఓ కథ ఉంది.

# వంట గదిలోకి దూసుకొచ్చిన మిసైల్, ఇంటి యజమాని మృతి



ఈ ఫోటోలను చూసి సోషల్ మీడియా ప్రజలు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు.

ఆ అపార్ట్‌మెంట్ ప్రముఖ బాక్సింగ్ కోచ్ మిఖాయిలో కొరెనోవ్స్కీకి చెందినది. శనివారం జరిగిన ఈ దాడిలో ఆయన చనిపోయారు. మిఖాయిలో భార్య, పిల్లలు ప్రాణాలతో బయటపడ్డారు.

మిఖాయిలో ఇటీవల తన కుటుంబంతో కలిసి ఇదే ఫ్లాట్‌లో జరుపుకున్న పుట్టిన రోజు వేడుకల వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

యుక్రెయిన్‌లోని నిప్రోలో జరిగిన రష్యా దాడిలో 40 మంది చనిపోయారు. వారిలో ముగ్గురు పిల్లలున్నారు.

రష్యన్ మిసైల్ దాడికి వంటగది పూర్తిగా ధ్వంసమైంది.

ఈ దాడి తర్వాత వంటగది బయట గోడంతా పూర్తిగా ధ్వంసమైపోయినప్పటికీ అ కప్‌బోర్డులు మాత్రం చెక్కు చెదరలేదు.

టేబుల్‌పై ఆపిల్ అలానే ఉన్నాయి. సింక్ పక్కన కడగడానికి పెట్టిన గిన్నెలు, హుక్స్‌కి వరుసగా తగిలించి ఉన్న గ్లోవ్స్ కనిపిస్తున్నాయి.

''ఇక్కడ కుటుంబ సభ్యులు వంట చేసుకుంటారు, కబుర్లు చెప్పుకుంటారు, సెలవుల్ని సెలబ్రేట్ చేసుకుంటారు, ఆడుకుంటారు, పోట్లాడుకుంటారు'' అని కివ్ ఎంపీ జోయ యరోష్ తన ఫేస్‌బుక్‌లో రాసుకొచ్చారు.

ఆ భవంతిని ధ్వంసం చేయడం తమ దేశ తలరాతని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

''ఇవి యుక్రెయిన్ శరీరాలకు తగులుతున్న గాయాలు. మా ఇళ్లకు తగులుతున్న దెబ్బలు'' అని ఆమె అన్నారు.

సోషల్ మీడియాలో చాలా మంది ప్రజలు ఈ ఫోటోలో ఉన్న చిన్న చిన్న విషయాలను కూడా చర్చిస్తున్నారు.

ఒకవైపు యుద్ధం జరుగుతున్నప్పటికీ ఈ ఫ్యామిలీ తమ జీవితాన్ని వీలైనంత ఉన్నతంగా జీవిస్తుందని సోషల్ మీడియా యూజర్లన్నారు.

''ఈ కిచెన్‌ను నేను చూసినప్పుడు, నేను పెరిగిన ఫ్లాట్, నా తాతముత్తాతలు నివసించిన ఇల్లు, నా కజిన్లున్న ఫ్లాట్ గుర్తుకు వచ్చాయి. ఎందుకంటే, మాకు కూడా ఇలానే కిచెన్, టేబుల్, దానికింద రెండు స్టూల్స్ ఉండేవి'' అని యుక్రెనియన్ కు చెందిన అలినా ట్విటర్‌లో పోస్టు చేశారు.

మిస్సైల్ దాడికి ముందు, పిల్లల పుట్టిన రోజు వేడుకతో ఆ కుటుంబమంతా చాలా సంతోషంగా ఆ కిచెన్‌లో గడిపింది.

యుక్రెయిన్ సాయుధ దళాలు రీపోస్టు చేసిన, ఆన్‌లైన్‌లో పబ్లిష్ అయిన వీడియోలో, ఒక పాప తన ముందున్న పెద్ద కేక్‌ను నవ్వుతూ చూస్తూ, దానిపై అమర్చిన క్యాండిల్స్‌ను ఆర్పేందుకు ప్రయత్నిస్తోంది.

ఆ వీడియోలో అవే పసుపు రంగు కప్‌బోర్డు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గోడకు టెలివిజన్, ఓవెన్ గ్లోవ్స్ కూడా ఉన్నాయి.

ఈ వీడియోలో కనిపిస్తున్న మిఖాయిలో కుటుంబ సభ్యులు ప్రాణాలతో బయటపడినట్లు తెలుస్తుంది. కానీ బాక్సింగ్ కోచ్ మాత్రం ప్రాణాలతో లేనట్లు రిపోర్టులు వచ్చాయి.

అయితే, ఈ వీడియోను ఎప్పుడు చిత్రీకరించారో తెలియదు. కానీ, అకస్మాత్తుగా జరిపే యుద్ధం వల్ల జీవితాలు ఎలా నాశనమవుతాయో ఈ వీడియో గుర్తుకు చేస్తుంది.

# గుడివాడకు నందమూరి మహిళ



తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో గెలవడాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. దాంతో పాటు కొన్ని చోట్ల ప్రత్యర్థులను ఓడించి తీరాలని పట్టుదలగా ఉంది. దానికోసం కొన్ని సీట్లను టార్గెట్ గా పెట్టుకుంది. అందులో చూస్తే గుడివాడ ఒకటి అని అంటున్నారు. చంద్రబాబు ఫ్యామిలీ మీద వ్యక్తిగత విమర్శలు చేయడంతో పాటు బాబుని లైట్ తీసుకుంటూ తనదైన శైలిలో మంత్రిగా మాజీ మంత్రిగా కొడాలి నాని చేసిన దూకుడుతో టోటల్ టీడీపీయే హర్ట్ అయింది అని అంటున్నారు.

అందువల్ల వచ్చే ఎన్నికల తరువాత అసెంబ్లీలో కొడాలి నాని ఫేస్ ని చూడకూడదు అని తమ్ముళ్ళు డిసైడ్ అయ్యారుట. ఇక చంద్రబాబు అయితే కొడాలి నాని ఓటమి కోసం చేయాల్సిన ప్రయత్నాలు అన్నీ చేస్తున్నారు అని అంటున్నారు. కొడాలి నానిని ఓడించడం కోసం సరైన క్యాండిడేట్ ని గుడివాడలో దింపాలని తెలుగుదేశం గట్టి కసరత్తునే చేస్తోంది అని అంటున్నారు.

కొడాలి నాని కూడా మామూలు క్యాండిడేట్ కాదు. 2004 నుంచి అక్కడ పట్టు సాధించారు. ఇప్పటికి నాలుగు దఫాలుగా గెలిచి రెండు దశాబ్దాల ఎమ్మెల్యే అనిపించుకున్నారు. ఇక మంత్రిగా కూడా పనిచేశారు. తనకంటూ ఒక బలమైన వర్గాన్ని అక్కడ ఏర్పాటు చేసుకుని తెలుగుదేశాన్ని ఢీ కొడుతున్నారు. దాంతో నాని మీద పోటీకి పెట్టాలీ అంటే ప్రస్తుతం గుడివాడకు ఉన్న ఇంచార్జి సరిపోరు అని తెలుగుదేశం అధినాయకులు ఆలోచిస్తున్నారుట.

అంతే కాదు తాజాగా తెలుగుదేశం జరిపిన సర్వేలో కూడా నానికి ఢీ కొట్టాలి అంటే ప్రస్తుత ఇంచార్జి ఏ మాత్రం తూగలేరు అని నివేదిక వచ్చిదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నందమూరి బ్లడ్ ని రంగంలోకి దింపితేనే కొడాలి నానికి సరైన జవాబు చెప్పినట్లు అవుతుంది అని లెక్కలేస్తున్నారుట. మరో వైపు చూస్తే కొడాలి నాని మీద మగవారిని అభ్యర్థిగా పెడితే ఆయన అగ్రెస్సివ్ మూడ్ తో అటాక్ చేస్తారు.

కానీ నందమూరి ఫ్యామిలీ లేడీని బరిలోకి దించితే నాని దూకుడుగా ప్రత్యర్థి మీద కామెంట్స్ చేయలేరు అని తెలుగుదేశం సరికొత్త ఎత్తు వేస్తున్నట్లుగా చెబుతున్నారు. ఇది లోకేష్ మార్క్ ఆలోచనగా అంటున్నారు. మరి నందమూరి ఫ్యామిలీలో ఆ మహిళ ఎవరు అన్నదే ఇపుడు చర్చగా ఉంది. అంత పెద్ద స్థాయిలో పొలిటికల్ గా ప్రభావం చూపించే మహిళ ఎవరు అన్నదే అందరి మదిలో మెదిలే ఆలోచనగా ఉంది.


అయితే నందమూరి కుటుంబం నుంచి ఒక పవర్ ఫుల్ లేడీ ఇపుడు కావాలి. కొడాలి నానిని టార్గెట్ చేసి ఓడించాలి అంటే నందమూరి నారి మాత్రమే సరిపోతుంది అన్న లెక్కలతొనే ఈ పనిని నందమూరి బాలకృష్ణకు అప్పగించారు అని అంటున్నారు. మరి నందమూరి ఫ్యామిలీ లో ఎవరు అంతటి నాయకులు ఉన్నారు అన్నది కనుక ఆరా తీస్తే రాజకీయాల పట్ల ఆసక్తి ఉన్న వారు దివంగత నందమూరి హరికృష్ణ కుమార్తె నందమూరి సుహాసిని ఉన్నారు.

ఆమె గతంలో అంటే 2018లో కూకట్ పల్లి నుంచి పోటీ చేసి ఓడారు. ఆమె ఇపుడు ఏపీ రాజకీయల పట్ల ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు. అయితే ఆమె సాఫ్ట్ నేచర్ తో ఉంటారు. ఆమె పెద్దగా ఫోకస్ అయిన దాఖలాలూ లేవు. అప్పట్లో ఆపద్ధర్మంగా కూకట్ పల్లిలో ఆమెను పోటీకి నిలబెట్టారు కానీ ఏపీలో అందునా గుడివాడలో ఆమెను తెస్తే కొడాలి నానిని ఢీ కొడతారా అన్నది కూడా ఆలోచించాల్సిందే అంటున్నారు.

ఇక పోతే బాలకృష్ణ అక్క పురంధేశ్వరి ఉన్నారు. ఆమె ధీటైన నాయకురాలే. కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. అందువల్ల ఆమెని తెచ్చి గుడివాడలో పోటీకి దించితే గట్టి పోటీ ఇవ్వవచ్చు. కానీ ఆమె తెలుగుదేశం పార్టీలోకి వస్తారా అన్నదే చర్చగా ఉంది. ఆమె బీజేపీలో ఒక హెూదాలో ఉన్నారు. ఆశలు అన్నీ ఆ పార్టీ మీద పెట్టుకున్నారు. తెలుగుదేశంలోకి వస్తే జస్ట్ గెలిచినా ఎమ్మెల్యే మాత్రమే అవుతారు. మంత్రి కూడా దక్కదు. దాంతో ఆమె రారు అనే అంటున్నారు.

మరో వైపు చూస్తే బ్రాహ్మణి ఉన్నారు. ఆమె లోకేష్ సతీమణి. ఆమెను తెచ్చి పోటీకి పెట్టాలీ అనుకుంటే ఆమె అంగీకరిస్తారా అన్నది చూడాలి. ఆమె పోటీకి దిగితే మంచి పోటీ ఇవ్వగలరు. ఎందుకంటే ఆమె బాలయ్యకు కుమార్తె. లోకేష్ కి సతీమణి చంద్రబాబుకు కోడలు. అందువల్ల ముగ్గురు ప్రభావం కూడా ఆమె మీద పడి కొడాలి నానికి గట్టిగానే పోటీ ఇవ్వగలరు. కానీ ఆమె రాజకీయాల్లోకి వచ్చే అవకాశం లేదు అంటున్నారు. మరి ఎవరు ఆ నందమూరి నారి అంటే తెలుగుదేశంలో దీని మీద మథనం సాగుతోంది. చూడాలి మరి ఎవరు ఆ మహిళా నేత అన్నది.

## తెలుగువాడి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్ (నందమూరి తారక రామారావు వర్ధంతి జనవరి 18)



తెలుగువాడి ఆత్మగౌరవం, తెలుగువాడి పౌరుషం నకు ప్రతిరూపమైన నందమూరి తారక రామారావు కృష్ణా జిల్లా నిమ్మకూరు లో 28 మే 1923 న జన్మించారు. గుంటూరు ఆంధ్రా క్రైస్తవ కళాశాలలో బి ఏ చదివిన ఎన్టీఆర్ ప్రభుత్వ ఉద్యోగం లో చేరారు. 1949 లో మనదేశం చిత్రంతో తెరంగేట్రం చేసి 1982 వరకు సుమారు 292 చిత్రాల్లో నటించారు. ఆయన నటించిన చివరి చిత్రం శ్రీ నాథ కవి సార్వభౌముడు (1993). పౌరాణిక పాత్రధారణలో ఎనలేని నైపుణ్యాన్ని ప్రదర్శించారు. శ్రీ కృష్ణుడు, శ్రీ రాముడు వంటి సాత్విక పాత్రల్ని ఎంత ఔచిత్యం గా పోషించారో దుర్యోధనుడు,రావణ బ్రహ్మ వంటి దుష్ట పాత్రలకూ గౌరవం ఆపాదించి పెట్టిన నట ధీరుడు నందమూరి. పురాణ పాత్రలతో పాటు సాంఘిక పాత్రలైన పోలీస్, జస్టిస్, విప్లవ యోధుడు, సమర యోధుడు వంటి పాత్రలకు తన నటనా కౌశలం తో ప్రాణ ప్రతిష్ట చేసిన ఎన్టీఆర్ దాదాపు 350 చిత్రాలలో నటించారు. 1954 ఫిల్మ్ ఫేర్ అవార్డు స్థాపించిన ఏడాది ఉత్తమ నటుడు పురస్కారాన్ని ఎన్టీఆర్ అందుకున్నారు. ప్రేక్షకుల చేత విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు అనిపించుకున్న ఎన్టీఆర్ కు భారత ప్రభుత్వం 1968 లో 'పద్మశ్రీ' పురస్కారం తో గౌరవించింది. 1942లో బసవతారకం తో వీరి వివాహం జరిగింది. ఆమె 1985 లో క్యాన్సర్ తో చనిపోగా ఆవిడ జ్ఞాపకార్థం ఓ క్యాన్సర్ ఆసుపత్రిని హైదరాబాద్ లో ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ కు ఏడుగురు కొడుకులు, నలుగురు కూతుళ్లు. 1982 మార్చి 29 న తెలుగుదేశం పార్టీని స్థాపించి, తొమ్మిది నెలల కాలంలోనే 1983 మార్చి 9 న తొలి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. తరువాత 1985, 1994 లలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేశారు. వీరు విద్యారంగంలో సామాజిక న్యాయానికి పెద్ద పీట వేశారు. ఎంసెట్ రూపకల్పన, మహిళలకు ఆస్తి హక్కు, రెండు రూపాయలకే కిలో బియ్యం, మధ్యాహ్న భోజనం పథకం, మధ్య నిషేధం, 'తెలుగు గంగ' ప్రాజెక్టు వీరి ఆలోచనలే. నేషనల్ ఫ్రంట్ పేరుతో కాంగ్రెసేతర పార్టీలను ఒక తాటి పైకి తెచ్చి కేంద్రంలో అధికారం సాధించారు. వీరు తెలుగు వారికి చేసిన సేవలకు గుర్తింపుగా నవంబర్ 1 న తెలుగు ఆత్మగౌరవ దినోత్సవం గా జరపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. వీరి పేరుతో 5 లక్షల నగదు బహుమతి తో ఒక స్మారక అవార్డును ప్రతి సంవత్సరం ఒక చలనచిత్ర రంగ ప్రముఖుడికి రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తుంది. వీరు 1996 జనవరి 18 న మరణించారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
పైడి మెట్ట 9490833108.

## కానిస్టేబుల్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన పోలీసు అధికారులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 22న పట్టణంలో జరగనున్న పోలీస్ కానిస్టబుల్ ప్రిలిమినరీ పరీక్ష ల కోసం ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాలను అనకాపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ బి.విజయ భాస్కర్ అనకాపల్లి ఎస్ డి పి ఓ బి సునీల్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## 23న సర్కిల్ స్థాయి డాక్ అదాలత్

### తపాలా శాఖ సూపరింటెండెంట్ ఈశ్వరరావు

**విజయనగరం:** ఈ నెల 23న విజయవాడ వేదికగా సర్కిల్ స్థాయి డాక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు విజయనగరం తపాలా శాఖ సూపరింటెండెంట్ ఈశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ లోని తపాలా కార్యాలయాలలో అందించే సేవలకు సంబంధించిన అంశాలపై జనవరి 23వ తేదీ 11.30 గంటలకు విజయవాడ పోస్టల్ సర్కిల్ కార్యాలయంలో రాష్ట్రస్థాయి డాక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత ఫిర్యాదులను ఈ నెల 18వ తేదీ లోగా మెయిల్ లేదా పోస్టల్ ద్వారా కె. సుధీర్ బాబు, అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్ జనరల్ (ఫిర్యాదులు - సంక్షేమం), చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ సర్కిల్, విజయవాడ - 520 013 చిరునామాకు పంపించాలని సూచించారు. పోస్ట్ కవర్‌పై డాక్ అదాలత్ అని స్పష్టంగా రాయాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## రాజాంలో రూ.16.67 కోట్లతో రోడ్డు విస్తరణ

### పనులకు 18న శంకుస్థాపన చేయనున్న మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయనగరం:** రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రాజాం మునిసిపాలిటీలో చేపట్టనున్న రోడ్డు విస్తరణ, పటిష్టవంతం చేసే పనులకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ బుధవారం ఉదయం 10 గంటలకు శంకుస్థాపన చేయనున్నట్టు రోడ్లు భవనాల శాఖ ఇ.ఇ. బి.వి.రమణ తెలిపారు. విజయనగరం - పాలకొండ రోడ్డులో 47వ కిలోమీటరు నుంచి 51వ కి.మీ.వరకు పట్టణ పరిధిలో విస్తరణ జరుగుతుందన్నారు. నాలుగు కిలోమీటర్ల పరిధిలో రోడ్డును రూ.16.67 కోట్లతో 80 అడుగులకు విస్తరించనున్నట్టు తెలిపారు. నాలుగు లేన్ల రోడ్డుగా విస్తరించనున్న ఈ రోడ్డు విస్తరణలో భాగంగా ఇరువైపులా డ్రెయిన్లను కూడా నిర్మిస్తామని, సెంట్రల్ డివైడర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విజయనగరం జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్, స్థానిక శాసనసభ్యులు కంబాల జోగులు, ఎం.ఎల్.సి. పాలవలస విక్రాంత్, జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ కూడలిలో విస్తరణ పనుల శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి 15 నెలల్లోగా ఈ పనులు పూర్తిచేసేందుకు విజయనగరంకు చెందిన నిర్మాణ సంస్థ పృథ్వీ కన్‌స్ట్రక్షన్స్ తో రోడ్లు భవనాల శాఖకు ఒప్పందం జరిగిందన్నారు.

## 21న కేకేఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లూయిస్ జన్మదిన వేడుకలు



హైదరాబాద్: బ్రెయిలీ లిపి రూపకర్త లూయిస్ బ్రెయిలీ 214 జన్మదినం పురస్కరించుకొని ఈనెల 21న కేకేఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లూయిస్ జన్మదిన వేడుకలు అలాగే దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కేకేఎస్ ఫౌండేషన్ నిర్వాహకులు హెచ్.కవిత తెలిపారు. నాగోల్ లోని కేకేఎస్ ఫౌండేషన్ ఆవరణలో ఉదయం 9:30 నుండి మధ్యాన్నం రెండు గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మానవతావాదులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి బీజేపీకి దొరికిన మరో వెంకయ్య..!!



**హైదరాబాద్:** భారతీయ జనత పార్టీ జాతీయ కార్యవర్గం రెండో రోజు సమావేశమైంది. న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ కన్వెన్షన్ హాలులో ఈ భేటీ కొనసాగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు కేంద్రమంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అధ్యక్షులు, జాతీయ స్థాయి ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నేతలు హాజరయ్యారు.

9 రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో.. ఏపీ నుంచి పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు సోము వీర్రాజు, తెలంగాణ నుంచి బండి సంజయ్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ ఏడాది తొమ్మిది రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న ప్రస్తుత పరిస్థితుల్లో తీసుకోవాల్సిన నిర్ణయాలు, పార్టీ మేనిఫెస్టో రూపకల్పన వంటి అంశాలపై ఇందులో చర్చిస్తోన్నారు. తెలంగాణ సహా, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్, జమ్మూ కాశ్మీర్ లల్లో అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది జరగాల్సి ఉంది.

ప్రసంగించనున్న మోదీ.. వచ్చే సంవత్సరం జరిగే సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించడానికి ఈ అసెంబ్లీ ఎన్నికలను బీజేపీ అధినాయకత్వం సెమీ ఫైనల్స్ గా భావిస్తోంది. ఈ ఎన్నికల నేపథ్యంలో జాతీయ కార్యవర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకునే అవకాశం ఉంది. వివిధ తీర్మానాలను కూడా ఆమోదించనుంది. సమావేశం ముగింపు సందర్భంగా ఈ సాయంత్రం ప్రధాని మోదీ, అమిత్ షా ప్రసంగించనున్నారు. క్యాడర్ కు దిశానిర్దేశం చేయనున్నారు.

ఏపీ, తెలంగాణపై.. తొలి రోజు భేటీలో ఏపీ, తెలంగాణ రాజకీయ స్థితిగతులు చర్చకు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికలు జరగబోయే ఈ తొమ్మిది రాష్ట్రాల జాబితాలో తెలంగాణ కూడా ఉన్న నేపథ్యంలో.. మోదీ, అమిత్ షా ఫోకస్ పెట్టారు. ఇక్కడ అధికారంలో ఉన్న భారత్ రాష్ట్ర సమితిని ఓడించాలని, తాము అధికారంలోకి రావాలని భావిస్తోంది బీజేపీ. ఈ నేపథ్యంలో- తెలంగాణలో అనుసరించాల్సిన రాజకీయ వ్యూహాలు, మేనిఫెస్టో రూపకల్పన అంశంపై ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా ఆరా తీశారు.

పూర్తిస్థాయి నివేదిక.. పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు బండి సంజయ్ దీనిపై పూర్తిస్థాయి నివేదికను వారికి అందజేశారు. బీఆర్ఎస్ ను ఓడించాలంటే దూకుడుగా వ్యవహరించాల్సి ఉంటుందని, అలాగే జాతీయ స్థాయి నాయకులు తరచూ తెలంగాణలో పర్యటించాల్సి ఉంటుందని బండి సంజయ్ సూచించారు. దీనికి అనుగుణంగా తాము ఎన్నికల ప్రచార కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకుంటామని వివరించారు.

పాదయాత్ర వివరాలు.. ఈ సమావేశంలో- బండి సంజయ్ తన పాదయాత్ర వివరాలను పార్టీ అధిష్ఠానానికి వివరించారు. అయిదు దశల్లో పలు జిల్లాల్లో పాదయాత్రను చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన దృష్టికి వచ్చిన సమస్యలు, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటోన్నట్లుగా చెబుతున్న ఇబ్బందులను పరిష్కరించడానికి సమగ్ర నివేదికను రూపొందిస్తోన్నామని, అందులోని అంశాలను ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చాల్సి ఉంటుందనీ అన్నారు.

మోదీ ప్రశంసలు.. ఈ సందర్భంగా మోదీ- అమిత్ షా.. బండి సంజయ్ ను ప్రశంసించారు. తెలుగు రాష్ట్రాల నుంచి పార్టీకి దొరికిన మరో వెంకయ్య నాయుడిగా అభివర్ణించారు. ఇదే దూకుడును కొనసాగించాలని సూచించారు. అధికార పార్టీపై దూకుడు వైఖరిని కొనసాగిస్తూనే- కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే నిధుల వల్లే ఆయా రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయనే విషయాన్ని వివరించాలని సూచించారు.

# ఘనంగా భోగి , సంక్రాంతి ,కనుమ ఉత్సవాలు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** తెలుగువారి జీవితాలలో సంతోష్ కరమైన పండగ సంక్రాంతి. ఈ సంక్రాంతి పండగ కనుల వైకుంఠంగా కుటుంబ సభ్యుల మధ్య తారతమ్యాలు లేకుండా సంవత్సరానికి ఒకసారి కలుసుకునే సందర్భంగా ఆనందోత్సవాలతో సంక్రాంతి సంబరాలు జరుపుకుంటారు. అయితే సంక్రాంతి ఎప్పుడు అని ఎదురుచూసి సుదూర ప్రాంతాల నుంచి వలస వెళ్లే ఉద్యోగులు కార్మికులు కర్షకులు తమ సొంత ఊర్లో ఎప్పుడు వెళతావు అనే ఉద్దేశంతో సంక్రాంతి పండగ మూడు నెలల ముందే వాహనాలకు రిజర్వేషన్ చేసుకునే తమ సొంత ఊరుకు ప్రయాణమై ఊర్లో స్నేహితులలో కుటుంబాలలో గ్రామస్తులను కలుసుకునే ఆనందోత్సవాలతో సంబరంగా సంక్రాంతి పండుగ జరుపుకుంటున్నారు. ఎప్పుడో సంవత్సరాలు కొలది కలుస్తున్న కుటుంబాలు కూడా సంక్రాంతి సంబరాలు అందరూ ఒక చోట చేరుకుని సంబరాలు జరుపుకోవడం పెద్దలకు దేవుళ్లకు మడ పళ్ళు, భోజీలు, ఇచ్చి సాంప్రదాయ బద్ధంగా వారి యొక్క ఆశీర్వాదాలను అలాగే బ్రాహ్మణుల ఆశీర్వాదాలను తీసుకొని పెద్దలలో కొలుచుకుంటారు.

దేవుళ్లకు మూక్కుకుంటారు. ఈ సందర్భంగా పార్వతీపురం మండలం పెదబండపల్లి గ్రామంలో సాము రౌతు వీధిలో సంక్రాంతి సంబరాలు సందర్భంగా సాము రౌతు కృష్ణమూర్తి, త్రినాధ, బలరాం, సింహాద్రి నాయుడు, ఏంట్రాప్ వెంకటరమణ,యాండ్రాపు రాము మాస్టర్, అనూష ఆధ్వర్యంలో భోగి నుంచి కనుమ వరకు సాంప్రదాయ బద్ధకంగా రంగవల్లులు ముగ్గుల పోటీలు, కబడ్డీ పోటీలు, I కుర్చీ ఆటలు, మిరపెట్లకులిపే వేషాలు, బానా సంచాలతో, స్కూల్ గేమ్స్ వాలీబాల్ గేమ్స్ సాము రౌతు వీధిలో మేర మెట్ల గురిపించే లైటింగ్స్ మహిళలు యువత డాన్సులతో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సుధూర ప్రాంతాల నుంచి వచ్చేవారు కూడా ఆనందంతో చిందులు వేస్తూ సంక్రాంతికి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సంబరాల్లో మునిగిపోయారు. ఈ సందర్భంగా సాము రౌతు బ్రదర్స్, వాలంటీర్ అనూష,యాండ్రాపు వెంకటరమణ, యాండ్రాపు రాము సార్ ఆధ్వర్యంలో గేమ్స్ లో గెలుపొందిన పరితోశకం మరియు అవార్డులను అందజేశారు. దీంతో వీధిలో సంబరాలు ఆకాశాన్ని హద్దు లేకుండా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యాండ్రాపు రాము సార్ భార్య లక్ష్మి కి ఉత్తమ కాపుల్సగా అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ గోదావరి జిల్లా లో ముగిసిన మూడు రోజుల సంక్రాంతి సంబరాలు





**భీమవరం:** పశ్చిమ గోదావరి జిల్లా లో మూడు రోజుల సంక్రాంతి సంబరం సోమవారంతో ముగిసింది. ఈసారి హైదరాబాద్ నుంచి లక్షల్లో జనం తరలివచ్చారు. ముఖ్యంగా కోడి పందేలను తిలకించడానికి హైదరాబాద్ నుంచి వచ్చిన వారిలో అధిక సంఖ్యలో యువకులే ఉన్నారు. వీరే కాకుండా రాయలసీమ జిల్లాలైన ముఖ్యంగా కడప జిల్లా నుంచి ఎక్కువగా వచ్చారు. 50 శాతం పైగా ఒక్క హైదరాబాద్ నగరం నుంచి రావడం విశేషం. జిల్లాలో మూడు రోజుల పందాలలో రూ.100 కోట్లు పైగా పందేలు సాగినట్టు అంచనా వేస్తున్నారు. భీమవరం ఆకివీడు, కాళ్ళ, యలమంచిలి, పోడూరు, తణుకు, పెంటపాడు, వీరవాసరం మండలాల్లో పెద్ద బరులు సాగాయి. ఇక్కడ రూ.50 వేల నుంచి రూ.20 లక్షల వరకు పందేలు జరిగాయి. భీమవరం మండలం డేగాపురం, ఆకివీడు మండలం దుంపగడప, యలమంచిలి మండలం కలగంపూడి, పోడూరు మండలం కవిటం వద్ద రూ.లక్షల్లో పందేలు కాశారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్నాటక తమిళనాడు, చత్తీస్‌ఘడ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ ప్రాంతాల నుంచి అక్కడ ఉన్న తెలుగువారితో పాటు ఆ ప్రాంతాలకు చెందిన స్థానిక మిత్ర బృందాలు వచ్చి పందేలను తిలకించారు. ఈసారి జూదాలను ఒక్కరోజు మాత్రమే అనుమతించడంతో పందేలపై ఆ ప్రభావం కనిపించింది. పెద్దబరులతో పాటు మరో 100 వరకు చిన్న బరులు వేయంతో అన్ని గ్రామాల్లోను కోడిపందేల సందడి కనిపించింది. మహిళలు కూడా ఈసారి ఎక్కువగా తిలకించడానికి వచ్చారు. పొరుగు ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో వాహనాలు తరలివచ్చాయి.

# తాతాజీ వితరణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆశీస్సులతో ప్రముఖ వ్యాపారవేత్త, వైసీపీ నాయకుడు నుదురుపాటి తాతాజీ జన్మదినం సందర్భంగా మంగళవారం చిన్న వీధిలో ఆయన స్వగృహం వద్ద నిరుపేదలకు నిత్యవసర వస్తువులు, చీరలు ,బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది తను ఎన్ని సంవత్సరాలు వస్తే అంతమందికి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే శివ నారాయణ, తాటికొంట శ్రీను, కె.వి.సత్యనారాయణ, కే కోటేశ్వరరావు, కే లక్ష్మణరావు, డి గణేష్, కే సాయి కిరణ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌తో శాంతిని కోరుకుంటున్నాం : పాకిస్థాన్ ప్రధాని



**ఇస్లామాబాద్:** ఆర్థిక సంక్షోభంతో ఉక్కిరిబిక్కిరి అవుతోన్న పాకిస్థాన్.. తమకు సహాయం చేయాలని ప్రపంచ దేశాలను వేడుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ తరుణంలో పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో మూడుసార్లు యుద్ధాలు చేసిన తర్వాత పాకిస్థాన్ గుణపాఠం నేర్చుకుందని అంగీకరించారు. అంతేకాకుండా పొరుగు దేశంతో శాంతిని కోరుకుంటున్నట్లు వెల్లడించిన ఆయన.. కశ్మీర్‌లో జరుగుతున్న వాటిని మాత్రం ఆపాలని సూచించారు. దుబాయ్ కేంద్రంగా పనిచేసే ఓ వార్తా ఛానల్‌తో మాట్లాడిన పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్.. ఇరు దేశాల మధ్య నెలకొన్న వివాదాలపై నిజాయితీగా చర్చలు జరగాలని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి పిలుపునిచ్చారు.

'భారత నాయకత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి నా సందేశం ఏమిటంటే.. ఇరు దేశాల మధ్య ఎంతో కాలంగా నడుస్తోన్న కశ్మీర్ వంటి వివాదాలపై నిజాయితీ, నిబద్ధతతో చర్చలు జరుపుదాం. శాంతియుతంగా జీవనం సాగిస్తూ ప్రగతి సాధించడం లేదా ఒకరికొకరు తగువులాడుతూ సమయం, వనరులను వ్యర్థం చేసుకోవడం అనేది మన చేతుల్లోనే ఉంది' అని భారత్‌ను ఉద్దేశిస్తూ పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

'భారత్‌తో మేం మూడు యుద్ధాలు చేశాం. వాటితో ప్రజలకు చివరకు మిగిలింది పేదరికం, వేదన, నిరుద్యోగం మాత్రమే. మేం గుణపాఠం నేర్చుకున్నాం. భారత్‌తో శాంతిని కోరుకుంటున్నాం. దీంతో మా దేశంలో నెలకొన్న అసలు సమస్యలను పరిష్కరించుకునేందుకు వీలు కలుగుతుంది' అని పాక్ ప్రధాని అన్నారు. ఉభయదేశాల దగ్గర ఇంజినీర్లు, డాక్టర్లు, నైపుణ్యం కలిగిన కార్మికులు ఉన్నారన్న ఆయన.. దక్షిణాసియా కోసం ఈ వనరులను ఉపయోగించుకొని ఇక్కడ శాంతిని నెలకొల్పాలని కోరుకుంటున్నామని చెప్పారు. తద్వారా రెండు దేశాలు ప్రగతిని సాధించవచ్చని అభిప్రాయ పడ్డారు. బాంబులు, మందుగుండు సామగ్రి వంటివాటిపై తమ వనరులను వృథా చేసుకోవాలని కోరుకోవడం లేదని పాక్ ప్రధాని పేర్కొన్నారు.

మరోవైపు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పాకిస్థాన్ తమ పౌరులకు కనీస నిత్యావసర వస్తువులను కూడా సబ్సిడీ కింద అందించలేకపోతోంది. ఇతర వస్తువుల ధరలు రికార్డు స్థాయిలో పెరగడమే కాకుండా గోధుమ పిండి కోసం ప్రజలు కొట్లాడుకుంటున్న పరిస్థితులు తలెత్తాయి. మరోపక్క తెహ్రీక్-ఎ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) నుంచి కూడా తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోంది. ఇలా వివిధ రూపాల్లో సవాళ్లను ఎదుర్కొంటున్న పాకిస్థాన్‌కు.. విదేశాల నుంచి సహాయం మాత్రం అంతంతగానే అందుతోంది. ఇటువంటి దారుణ పరిస్థితుల్లో శాంతిపేరుతో భారత్‌తో చర్చలు జరిపేందుకు సిద్ధమని ప్రకటిస్తోంది.

## బిడ్డ కోసం బలవన్మరణానికి పాల్పడిన మృతి



కన్నకొడుకును వదిలించుకుందామని భర్తే అన్నప్పుడు నమ్మలేకపోయింది. మానసిక వికలాంగుడైనంత మాత్రాన అలా ఎలా చేస్తామని ప్రశ్నించింది. కాదు..కూడదనడంతో కాళ్లా వేళ్లాపడింది. అత్తమామలూ భర్తకు తోడై వేధించినా తగ్గలేదు. తన పేగు తెంచుకుని పుట్టిన బిడ్డకు అన్నీ తానై పెంచుకుంటానని, చికిత్స చేయిస్తానని ఎంత చెప్పినా ఆ పాషాణ హృదయులు కనికరించలేదు. కాపాడాల్సిన కంటిరెప్పలే కాటేయ చూస్తుంటే ఆమెకు దిక్కుతోచలేదు. మానసిక వికలాంగుడైన కుమారుడిని కాపాడుకునేందుకు భర్త, అత్తమామలతో చేసిన పోరాటంలో అలసిపోయిన ఆ తల్లి చివరికి బలవన్మరణానికి పాల్పడింది. ఆ చిన్నారికి ఇన్నాళ్లు అండగా నిలిచిన ఆ తల్లే అతడిని వదిలేసి వెళ్లిపోయింది. కన్నీరు పెట్టించే ఈ ఘటన హైదరాబాద్.. కేపీహెచ్‌బీ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది.

సీఐ కిషన్‌కుమార్ వివరాల ప్రకారం.. ఏపీలోని కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి శ్రీధర్‌కు, అదే జిల్లా సర్పవరం ప్రాంతానికి చెందిన రామ వెంకటలక్ష్మి గణపతు స్వాతికి 2013లో వివాహమైంది. వీరు కేపీహెచ్‌బీ పరిధిలోని మంజీరా మెజెస్టిక్ హోమ్స్‌లో ఉంటున్నారు. వీరికి ఏడేళ్ల వయసు బాబు ఉన్నాడు. అతను మానసిక వికలాంగుడు. దీంతో శ్రీధర్‌తోపాటు అతని తల్లిదండ్రులు బాబును ఎలాగైనా వదిలించుకోవాలని స్వాతిపై ఒత్తిడి తెచ్చేవారు. పలుమార్లు అనాథ శరణాలయంలో వదిలేద్దామనేవారు. స్వాతిససేమిరా అనడంతో వారి వేధింపులు తీవ్రమయ్యాయి. మరోవైపు బాబుకు చికిత్స అందించేందుకు స్వాతి పుట్టింటివారి సాయం తీసుకుంది. ఇది జీర్ణించుకోలేని అత్తింటివారు మరింత వేధింపులకు గురిచేయడంతో తీవ్ర మానసిక వేదనకు గురైంది. ఆ వేధింపులు తాళలేక స్వాతి (36) ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. ఆదివారం సంక్రాంతి రోజు రాత్రి 9.30 గంటలకు అపార్ట్‌మెంట్ 23వ అంతస్తుకు వెళ్లింది. అక్కడి నుంచి 22వ అంతస్తుకు వచ్చి అక్కడి నుంచి దూకేసింది. ఆమె శరీరం మొదటి అంతస్తు కారిడార్‌లో పడటంతో తీవ్రంగా రక్తస్రావమై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. తమ కుమార్తె బలవన్మరణానికి భర్త, అత్తమామలు, ఆడబిడ్డ, ఆమె భర్త కారణమంటూ స్వాతి తల్లిదండ్రులు, సోదరి, సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆ అయిదుగురిపై కేసు నమోదైంది.

స్వాతికి వివాహం చేశాక మూడేళ్ల తర్వాత వారికి బాబు పుట్టాడు. మానసిక వైకల్యం ఉండటంతో మా బావ శ్రీధర్‌తోపాటు అతని తల్లిదండ్రులు మూడేళ్ల వరకు చూడటానికి రాలేదు. అసలు ఆ బాబు వద్దని, వదిలించుకుందామని, ఎక్కడైనా విడిచిపెడదామని, మరొకరిని కందామని స్వాతిపై ఒత్తిడి తెచ్చేవారు. దీంతో అతనిపై కేసు పెట్టడంతో పోలీసులు పిలిపించి మాట్లాడారు. బాబును, అక్కను బాగా చూసుకుంటానని చెప్పడంతో పంపించాం. ఆదివారం అక్కకు ఫోన్ చేసి పండగ శుభాకాంక్షలు చెప్పాలనుకుంటే స్విచాఫ్ వచ్చింది. శ్రీధర్ మాకు ఫోన్ చేసి అక్కకు దెబ్బలు తగిలాయని చెప్పడంతో చూద్దామని వస్తే ఆమె ప్రాణాలతో లేదు.



# అగ్నివీరులను ఒకటో దళాన్ని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి

**విజయవాడ, (పీఐబీ):** త్రి విధ దళాల లో మౌలిక శిక్షణ ను మొదలు పెట్టిన అగ్నివీరుల ఒకటో దళాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ మాధ్యం ద్వారా ప్రసంగించారు.

ఈ మార్గదర్శకమైనటువంటి అగ్నిపథ్ పథకం లో వారు అగ్రగాములు గా నిలచారంటూ వారి కి ప్రధాన మంత్రి అభినందనల ను తెలియ జేశారు. మన సాయుధ దళాల ను పటిష్ట పరచి, మునుముందు సవాళ్ళ కోసం వారిని సన్నద్ధుల ను చేయడం లో ఈ పరివర్తనకారి విధానం ఒక గేమ్ చేంజర్ కాగలదంటూ ఆయన ప్రముఖం గా ప్రస్తావించారు. యువ అగ్నివీరులు సాయుధ దళాల ను మరింత యవ్వనభరితం గాను మరియు సాంకేతిక ప్రతిభ కలిగినవారు గాను చేయగలరు అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు.



అగ్నివీరుల సత్తా ను ప్రధాన మంత్రి కొనియాడుతూ, వారి యొక్క ఉత్సాహం సాయుధ దళాల వీరత్వాని కి అద్దం పడుతోందని, సాయుధ దళాల ధైర్యం మరియు సాహసాలు దేశ పతాకాన్ని ఎల్లప్పుడూ సమున్నతం గా రెపరెపలాడిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ అవకాశం ద్వారా వారు సంపాదించుకొనేటటువంటి అనుభవం జీవన పర్యంతం వారికి ఒక గౌరవభరితమైనటువంటి ఆధారం కాగలుగుతుంది అని ఆయన అన్నారు.

'న్యూ ఇండియా' ఒక సరికొత్త ఉత్సాహం తో తొణికిసలాడుతోందని, మన సాయుధ దళాల ను ఆధునికీకరించడం తో పాటుగా స్వయంసమృద్ధం గా మలచడాని కి కృషి జరుగుతోందని ప్రధాన మంత్రి అన్నారు. 21వ శతాబ్దం లో యుద్ధాల లో పోరాడే పద్ధతులు మార్పుల కు లోనవుతున్నాయని ఆయన అన్నారు. కాంటాక్ట్ లెస్ వార్ ఫేర్ తాలూకు సరికొత్త యుద్ధరంగాలు ఉనికి లోకి వస్తున్న సంగతి ని గురించి మరియు సైబర్ వార్ ఫేర్ యొక్క సవాళ్ళ ను గురించి ఆయన చర్చిస్తూ, సాంకేతికం గా పురోగమన పథం లో నిలబడే జవానులు మన సాయుధ దళాల లో కీలకమైన పాత్ర ను పోషించనున్నారన్నారు. ప్రస్తుత తరాని కి చెందిన యువత లో ఈ విధమైనటువంటి సత్తా ఉందని, ఈ కారణం గా అగ్నివీరులు రాబోయే కాలం లో మన సాయుధ దళాల లో మహత్వపూర్ణ భూమిక ను నిర్వర్తించ గలుగుతారని ఆయన అన్నారు.

మహిళల ను ఈ పథకం మరింత సాధికార యుక్తం గా ఎలా మార్చనుందో అనే విషయాన్ని గురించి కూడా ప్రధాన మంత్రి మాట్లాడారు. మహిళా అగ్నివీరులు నౌకా దళాల యొక్క గౌరవాన్ని ఏ విధం గా ఇనుమడింప చేస్తున్నారో అనే అంశం పట్ల ఆయన తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. త్రి విధ దళాల లో మహిళా అగ్నివీరులు చేరితే చూడాలని తాను చాలా ఆశాభావం తో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. సియాచిన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా జవానుల గురించిన మరియు ఆధునిక పోరాట విమానాల ను నడుపుతున్న మహిళల ను గురించిన ఉదాహరణ లను ప్రధాన మంత్రి చెప్తూ మహిళ లు ఏ విధం గా వేరు వేరు యుద్ధరంగాల లో సాయుధ దళాల కు నేతృత్వం వహిస్తున్నదీ గుర్తు కు తీసుకు వచ్చారు.

విభిన్న ప్రాంతాల లో కర్తవ్య నిర్వహణ అనేది వారి కి వైవిధ్యభరిత అనుభవాన్ని ఆర్జించేందుకు ఒక అవకాశాన్ని ఇస్తుందని, వారు వేరు వేరు భాషల ను గురించి, వేరు వేరు సంస్కృతుల ను గురించి మరియు జీవనాన్ని జీవించేటటువంటి పద్ధతుల ను గురించి కూడాను తెలుసుకొనే ప్రయత్నం చేయాలి అని ఆయన అన్నారు. జట్టు భావన తో శ్రమించడం తో పాటు నాయకత్వ కౌశలం తాలూకు గౌరవం వారి వ్యక్తిత్వానికి ఒక నవీన పార్శ్వాన్ని జత పరుస్తుంది అని ఆయన అన్నారు. అగ్నివీరులు వారికి నచ్చిన రంగం లో వారి యొక్క నైపుణ్యానికి మెరుగులు దిద్దుకొనేందుకు గాను పని చేస్తూనే కొత్త కొత్త విషయాల ను నేర్చుకోవాలనే తపన ను అట్టిపెట్టుకోవాలి అని ఆయన పిలుపునిచ్చారు.

యువత మరియు అగ్నివీరుల యొక్క సామర్థ్యాన్ని ప్రధాన మంత్రి ప్రశంసించారు. ఆయన తన ప్రసంగాన్ని ముగిస్తూ, 21వ శతాబ్దం లో దేశాని కి మీరే నాయకత్వాన్ని అందించబోయేది అన్నారు.

# కులమతాలకతీతంగా అందరి మధ్య సామరస్యం అవసరం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కుల మతాలకు అతీతంగా అందరి మధ్య సామరస్యం అవసరమని న్యాయవాది రవిశంకర్ పట్నాయక్ పేర్కొన్నారు. శేషాద్రి నగర్‌లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ మత స్వేచ్ఛ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కులమత వైషమ్యాలను రెచ్చగొట్టడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రాథమిక హక్కులలో వాక్ స్వాతంత్ర, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, ఇష్టమైన మతాన్ని స్వీకరించే స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిందన్నారు. అయితే ఇతర కుల మతస్తుల మనోభావాలను దెబ్బతీయరాదని అన్నారు. అందరినీ సమానంగా చూడటం మనందరి బాధ్యత అని పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, స్థానికులు పాల్గొన్నారు.

# మీకోసం' సేవలు అభినందనీయం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** మానవ సేవలో నే ఆనందం ఉందని గ్రహించిన పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన యువకులు' మీకోసం' స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పరిచి అమోఘమైన సేవలు అందించడం అభినందనీయమని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషిగా పుట్టినందుకు తోటి వారికి సాయపడాలన్నారు. ప్రతి ఒక్కరు త్యాగ గుణాన్ని , ఉపకార భావనను పెంపొందించుకోవాలని డాక్టర్ అడ్డాల తెలిపారు. సంస్థ అధ్యక్షులు పిల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ రోజువారి తమ సంపాదనలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తున్నామని అన్నారు. మంచాన పడిన పక్షవాత రోగులకు కూడా తాము ప్రతినెలా నిత్యవసర సరుకులు వారి ఇంటికి వెళ్లి అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, వెంకీ, రాజు, శ్రీ నగేష్, రేలంగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ అధ్యక్షతన జీ- 20

**విజయవాడ, (పీఐబీ):** భారతదేశం అధ్యక్షత వహిస్తున్న జీ-20 లో ఆరోగ్య రంగంపై ఏర్పాటైన వర్కింగ్ గ్రూప్ తొలిసారిగా కేరళలోని తిరువనంతపురంలో 2023 జనవరి 18 నుంచి 20 వరకు సమావేశం కానున్నది. 2022 డిసెంబర్ 1న భారతదేశం జీ-20 అధ్యక్ష బాధ్యతలు చేపట్టింది. ప్రస్తుతం ఇండోనేషియా, భారతదేశం మరియు బ్రెజిల్‌లతో కూడిన జీ-20 దేశాల బృందం ఉంది. మూడు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలను కలిగి ఉన్న దేశాలు ఒకే బృందంలో ఉండటం ఇదే మొదటిసారి.

భారతదేశం అధ్యక్షతన జీ-20 అందరినీ కలుపుకొని, కార్యాచరణ ఆధారితంగా మరియు నిర్ణయాత్మకంగా పనిచేస్తుందని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్పష్టంగా ప్రకటించారు. ఈ లక్ష్య సాధన దిశలో పనిచేయడానికి '

ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు' విధానానికి ప్రధానమంత్రి రూపకల్పన చేశారు. భారతదేశం అనుసరిస్తున్న 'వసుధైవ కుటుంబం' విధానానికి అనుగుణంగా '

ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు'ఇతివృత్తం పనిచేస్తుంది. కోవిడ్ మహమ్మారి ప్రభావం తో దెబ్బతిన్న ప్రపంచ దేశాలను పటిష్టంగా తిరిగి నిర్మించేందుకు సమిష్టిగా కృషి జరగాలని భారతదేశం ఇచ్చిన పిలుపు సహకరిస్తుంది.

భారతదేశం అధ్యక్షతన పనిచేసే జీ-20 ఆరోగ్య రంగం వర్కింగ్ గ్రూప్ సమావేశాలు నాలుగు సార్లు , ఆరోగ్య మంత్రుల సమావేశం ఒకసారి జరుగుతాయి. ఈ సమావేశాలు తిరువనంతపురం (కేరళ), గోవా, హైదరాబాద్ (తెలంగాణ) మరియు గాంధీనగర్ (గుజరాత్) సహా దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాలలో జరుగుతాయి. భారతదేశ విభిన్న సంస్కృతులు ప్రపంచ దేశాలకు తెలియజేయాలన్న లక్ష్యంతో దేశం వివిధ ప్రాంతాల్లో సమావేశాలు ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారు.

వర్కింగ్ గ్రూప్ సమావేశాలతో పాటు అనుబంధ అంశాలపై సమావేశాలు నిర్వహించి జీ-20 సమావేశాలు అర్థవంతంగా జరిగి నిర్ణయాలు సక్రమంగా అమలు జరిగేలా చూడాలని భారతదేశం నిర్ణయించింది. విలువ ఆధారిత వైద్య పర్యాటకం, డిజిటల్ ఆరోగ్య రంగం అంశాలపై అనుబంధ సమావేశాలు నిర్వహించాలని భారతదేశం నిర్ణయించింది. ఔషధ అభివృద్ధి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాక్సిన్‌లపై పరిశోధనపై దేశాల మధ్య ఒక వర్క్‌షాప్, సాంప్రదాయ వైద్య అంశాలపై ప్రపంచ స్థాయి కేంద్రాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా అనుబంధ సమావేశాలు జరుగుతాయి. 2023 జనవరి 18-20 తేదీల్లో తిరువనంతపురంలోజరగనున్న వర్కింగ్ గ్రూప్ మొదటి సమావేశం సందర్భంగా విలువ ఆధారిత వైద్య పర్యాటక అంశంపై అనుబంధ సమావేశం జరుగుతుంది.

ఆరోగ్య అంశాలకు ప్రాధాన్యతలను కొనసాగిస్తూ మునుపటి అధ్యక్షుల హయాంలో అసంపూర్తిగా మిగిలిపోయిన కార్యక్రమాలను పూర్తి చేయడానికి జీ-20 అధ్యక్ష హోదాలో ప్రాధాన్యత ఇవ్వాలని భారతదేశం నిర్ణయించింది. ముఖ్యమైన క్లిష్టమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కూడా భారతదేశం నిర్ణయించింది. ఏకీకృత విధానం ద్వారా లక్ష్యం సాధించాలని భారతదేశం భావిస్తోంది. ఆరోగ్య రంగంలో వివిధ దేశాల మధ్య సహకారం , వివిధ బహుపాక్షిక వేదికల మధ్య చర్చలు సాగించి సమీకృత సమగ్ర లక్ష్యం సాధించాలని భారతదేశం లక్ష్యంగా పెట్టుకుంది.దీని కోసం జీ-20 ఆరోగ్య రంగంలో ఈ క్రింది మూడు అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని భారతదేశం నిర్ణయించింది.

# పవన్ కళ్యాణ్‌పై పోటీ చేయడానికి సిద్ధం: అలీ



**చిత్తూరు:** ప్రముఖ హాస్య నటుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు అలీ సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పై పోటీ చేయడానికి తాను సంసిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. పార్టీ అధి నాయకత్వం ఆదేశిస్తే- పవన్ కల్యాణ్ పై తాను పోటీ చేస్తానని అలీ వెల్లడించారు. పవన్ కల్యాణ్ ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేసినా తాను అక్కడ వైఎస్ఆర్సీపీ తరఫున బరిలోకి దిగుతానని స్పష్టం చేశారు.

నగరిలో.. చిత్తూరు జిల్లా నగరిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు అలీ. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ ఘన విజయాన్ని సాధిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాలను కూడా క్లీన్ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీకి మెజారిటీ నియోజకవర్గాల్లో డిపాజిట్లు కూడా దక్కవని అలీ జోస్యం చెప్పారు. 175 స్థానాలకు 175 స్థానాలను తాము గెలుస్తామని అన్నారు.

పార్టీ ఆదేశిస్తే.. పవన్ కల్యాణ్ ఓ పరిణితి చెందిన రాజకీయ నాయకుడిలా ప్రవర్తించట్లేదని అలీ పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయనపై తాను పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. పార్టీ ఆదేశిస్తే- ఎక్కడి నుంచి పోటీ చేసినా తాను పవన్ కల్యాణ్ పై నిల్చుంటానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం సుదీర్ఘకాలం పాటు అధికారంలో ఉంటుందని చెప్పారు.

జగన్ పథకాలే.. వైఎస్ జగన్ అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చొచ్చుకెళ్లాయని, అవే తమను గెలిపిస్తాయని అన్నారు అలీ. 2019 ఎన్నికల్లో గాజువాక, భీమవరంలల్లో ఓడిన ఆయన రోజాను విమర్శించడంలో అర్థం లేదని అన్నారు. డైమండ్ అనేది చాలా పవర్ ఫుల్ అని, పర్యాటక శాఖ మంత్రి ఆర్ కే రోజా అలాంటి డైమండ్ అని అలీ అన్నారు. శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జనసేన పార్టీ నిర్వహించిన యువ శక్తి సభలో పాల్గొన్న పవన్ కల్యాణ్.. మంత్రి రోజాపై చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుపట్టారు.

రోజాను విమర్శించడం.. ఓ మహిళా ఎమ్మెల్యేను, అందులోనూ అత్యంత ప్రజాదరణ, గుర్తింపును తెచ్చుకున్న మంత్రిని డైమండ్ రాణిగా అభివర్ణించడం పవన్ కల్యాణ్ దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. రోజా అత్యంత శక్తిమంతమైన డైమండ్ మాత్రమే కాదని.. ఫైర్ బ్రాండ్.. అని అలీ చెప్పారు. రాజకీయాల్లో రోజా కూడా తగ్గేదేలేదని తేల్చి చెప్పారు. సినిమా వేరు, రాజకీయాలు వేరు అని, ఈ రెండింటినీ ముడిపెట్టి చూడలేమని వ్యాఖ్యానించారాయన.

# ఆదర్శ మూర్తి జ్యోతిబసు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జ్యోతిబసు 13 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక సుందరయ్యభవనంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అయన చిత్రపటానికి సిపిఎం పార్వతీపురం సీనియర్ నాయకులు ఎం. నర్సింహామూర్తి, సీఐటీయూ జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ పూలమాల వేసి నివాలర్పించారు.


ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత కమ్యూనిస్టు ఉద్యమ తొలితరం నేత, సిపిఎం వ్యవస్థాపక పొలిట్ బ్యూరో సభ్యులుగా నిలిచి పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి 23 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా అనేక సేవలు అందించి చరిత్రలో సృష్టించిన మహాఆదర్శ మూర్తిగా కామ్రేడ్ జ్యోతిబసు నిలిచారని అన్నారు. అధికారం అలంకరణ కాదని, ఆడంబరం కాకూడదని, ఆపన్నులకు తోడుగా నిలవాలని, అవసరం ఉన్నవారికి అండకావాలని ఆశించి..ఆచరించి..నేటి కమ్యూనిస్ట్ ఉద్యమానికి ఆదర్శంగా నిలిచిన అసలైన నాయకుడు జ్యోతిబసుఅని, అటువంటి నాయకుల స్ఫూర్తితో భవిష్యత్ ఉద్యమాలను ఉధృతం చేయాలని కార్మికులు, రైతులు, యువకులతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు బి. సూరిబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి. రాజశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు చేయాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గణతంత్ర దినోత్సవ వేడుకలకు సిద్ధం కావాలని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై మంగళవారం జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గణతంత్ర వేడుకలను నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మైదానంలో ఏర్పాట్లను రహదారులు భవనాల శాఖ చేయాలని, వేదిక పర్యవేక్షణ రెవిన్యూ డివిజనల్ అధికారి చూడాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర పండుగగా నిర్వహించడం జరుగుతున్నందున పూర్తి స్థాయిలో పోలీస్ పెరేడ్, బందోబస్తు ఉండాలని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. మైదానంలో పారిశుద్ధ్యం నిర్వహణ, తాగునీటి ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించాలని చెప్పారు. గణతంత్ర వేడుకలకు విద్యుత్తు సరఫరా ఇబ్బందులు కాకుండా ఈ పి డి సి ఎల్ అధికారులు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. మైదానం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, అంబులెన్స్ ను సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు.పౌర సరఫరాల సంస్థ, పౌర సరఫరాల శాఖ, గృహ నిర్మాణ సంస్థ, గిరిజన సంక్షేమ శాఖ, జిల్లా విద్యాశాఖ, వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ శాఖలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జలవనరుల శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ తదితర శాఖలు శఖటాలను ఏర్పాటు చేయాలని, రవాణా శాఖ, ఐసీడీఎస్, అటవీశాఖ తదితర శాఖలు ప్రదర్శనశాలలను ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రదర్శనశాల ఏర్పాటుకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, శఖటాల ఏర్పాటుకు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సమన్వయకర్తలుగా ఉంటారని ఆయన చెప్పారు.

19వ తేదీలోగా ఉద్యోగుల జాబితా ఉత్తమ ఉద్యోగుల జాబితాను ఈ నెల 19వ తేదీలోగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేయడం జరుగుతుందని, ఇందుకుగాను ప్రతి శాఖ నుండి ఇద్దరు ఉద్యోగుల కంటే ఎక్కువ ఉద్యోగులను వివరాలను సమర్పించ రాదని ఆయన స్పష్టం చేశారు.

# నేడు దివంగత నేత స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు బుధవారం ఉదయం 9 గంటలకు పరవాడలో నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ అధ్యక్షులు పైల సన్యాసినాయుడు (ఎన్టీపీసీ) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ముఖ్యఅతిథిగా విచ్చేసి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్నారు. కావున టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పక హాజరుకావాలని కోరారు.

# తల్లి దండ్రులు పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి



**పార్వతీపురం, సీతానగరం (విశాఖ సమాచారమ్):** హై రిస్క్ గర్భిణీ లను , నవజాత శిశువుల ను ఎప్పటికప్పుడు వైద్య సిబ్బంది గృహ సందర్శనలు చేసి ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. మండలంలో చినంకలాం గ్రామంలో ఈరోజు ఆయన సందర్శించి గర్భిణీ ల మరియు చిన్న పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ , టీకా నిర్వహణ కు సంబందించిన మాతా శిశు సంరక్షణ కార్డులను పరిశీలించారు.

వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ లు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి , క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని , అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న పౌష్టికాహారం ను వినియోగించుకోవాలని , వైద్య సిబ్బంది ఇస్తున్న ఐరన్ మాత్రలు వేసుకోవడం తద్వారా రక్త హీనత కు గురికాకుండా ప్రసవ సమయంలో ఎటువంటి సమస్యలకు గురికాకుండా ఉండొచ్చని సూచించారు.

అదేవిధంగా చిన్న పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ చేసి తల్లి దండ్రులు పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని ఏ చిన్న అనారోగ్య సూచనలున్న వెంటనే వైద్య సిబ్బంది దృష్టికి తీసుకు రావాలని , వైద్య సిబ్బంది సూచించిన తేదీల ప్రకారం పిల్లలకు టీకా లను వేయించాలని డి ఐ ఓ. జగన్మోహన్ సూచించారు.

# ఈ టీ తాగితే.. తలనొప్పి చిటికెలో మాయం అవుతుంది..!



తలనొప్పి.. ఇది అందరికీ ఎదురయ్యే కామన్ సమస్య. అలసట కారణంగా, ఒత్తిడి ఎక్కువైనా, దూర ప్రయణాలు చేస్తున్నా, నిద్రలేకపోయినా, పని ఎక్కువైనా తలనొప్పి వచ్చేస్తుంది. చెడు ఆహార అలవాట్లు, బిజీ లైఫ్‌స్టైల్, మానసిక ఆందోళన కారణంగానూ తలనొప్పి వచ్చే అవకాశం ఉంది. మెదడు, కళ్లు, చెవులు, ముక్కు నరాలకు సంబంధించిన సమస్యల వల్ల కూడా తలనొప్పి వేధిస్తుంది. మైగ్రేన్ తల నొప్పి, టెన్షన్ తల నొప్పి, సైనస్ తల నొప్పి, క్లస్టర్ తల నొప్పి, అలెర్జీ తల నొప్పి.. ఇలా చాలా రకాలు ఉంటాయి. చాలా మంది తలనొప్పి నుంచి అప్పటికప్పుడు తాత్కాలిక ఉపశమనం పొందడానికి ఓ ట్యాబ్లెట్ వేసుకుని, కాసేపు రెస్ట్ తీసుకుంటూ ఉంటారు. కానీ, అస్తమానం ఇలా చేస్తే.. ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని నిపుణులు అంటున్నారు. తలనొప్పి తగ్గడానికి.. ఇంట్లోనే ఔషధం తయారు చేసుకోవచ్చని అన్నారు.

చాలామంది హైపర్‌టెన్షన్, హ్యాంగోవర్, జ్వరం, సాధారణ టీని సమయానికి తీసుకోకపోవడం, మైగ్రేన్, నిద్రలేమి, ఒత్తిడి, కెఫీన్ (టీ/కాఫీ) వంటి నిర్దిష్ట వ్యసనాలను విడిచిపెట్టడానికి ప్రయత్నించినప్పుడు తలనొప్పి వేధిస్తుందని కంప్లైంట్ చేసేవాళ్లు. ఈ ఆయుర్వేదిక్ టీ తలనొప్పితో బాధపడేవారికి.. ఎలాంటి మాత్రలు వేసుకోకుండా రిలీఫ్ ఇస్తుంది. మీరు మైగ్రేన్, హార్మోన్ల అసమతుల్యత, హ్యాంగోవర్, ఇన్సులిన్ నిరోధకత, ఉబ్బరం, కొన్ని వ్యసనాలను వదిలివేయాలని ప్రయత్నించినట్లయితే, రోగనిరోధక శక్తిని మెరుగుపరచాలనుకునే వారు ఈ ఆయుర్వేదిక్ టీని అలవాటు చేసుకోండి.

**ఇవి తీసుకోండి..** నీళ్లు - 1 గ్లాసు (300 ml), వాము - 1/2 టీ స్పూన్, యాలకులు - 1, దనియాలు - 1 టేబుల్ స్పూన్, పుదీనా ఆకులు - 5.

**ఇలా తయారు చేసుకోండి..** ఈ పదార్థాలన్నీ.. గ్లాస్ నీటిలో వేసి మీడియం మంట మీద.. 3 నిమిషాలు మరిగించండి. దాన్ని ఫిల్టర్ చేయండి. మీకు తలనొప్పి తరుచుగా వస్తుంటే.. రోజూ ఉదయం ఈ టీ తాగండి. మీరు తలనొప్పితో బాధపడుతుంటే.. ఈ టీ తయారు చేసుకుని తాగండి.

**వాము..** వాములో.. ప్రోటీన్, ఫైబర్, మినరల్స్, కాల్షియం, ఐరన్, ఫాస్పరస్, కెరోటిన్, రిబోఫ్లావిన్, నియాసిన్, థయామిన్, కార్బోహైడ్రేట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఈ పోషకాలు.. ఇన్ఫ్లమేషన్, అజీర్ణం, దగ్గు, జలుబు, డయాబెటిస్, ఉబ్బసం వంటి సమస్యలను దూరం చేస్తుంది. బరువు తగ్గేవారికి ఇది సహాయపడుతుంది.

**ధనియాలు..** కొత్తిమీరలో ప్రోటీన్, విటమిన్ సి, థయామిన్, రైబోఫ్లావిన్, నియాసిన్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం, సోడియం, జింక్ వంటి పోషకాలు ఉన్నాయి. ఇవి జీవక్రియ, మైగ్రేన్ తలనొప్పి, హార్మోన్ల అసమతుల్యత, థైరాయిడ్ మెరుగుపరచడంలో ఔషధంలా పనిచేస్తుంది.

**పుదీనా..** పుదీనాలో యాంటీమైక్రోబయల్, యాంటీవైరల్, యాంటీఆక్సిడెంట్, యాంటిట్యూమర్, యాంటీ అలెర్జిక్ వంటి లక్షణాలు ఉన్నాయి. మానసిక కల్లోలం, నిద్రలేమి, అసిడిటీ, మైగ్రేన్, కొలెస్ట్రాల్ కరిగించడంలో ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది.

**యాలకులు..** యాలకులు మౌత్ ఫ్రెషనర్‌గా, ఆహారం రుచి, సువాసన పెంచడానికి ఎక్కువగా వాడుతూ ఉంటారు. కానీ ఇందులోని యాంటీఆక్సిడెంట్ల కారణంగా, వికారం, మైగ్రేన్, హైపర్‌టెన్షన్ వంటి సమస్యలను పరిష్కరిస్తుంది. ఇది చర్మం, జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

# లివర్ ప్రాబ్లమ్స్‌లో ఎన్ని దశలు ఉంటాయంటే..



సిర్రోసిస్ పెరిగేటప్పుడు కాలేయం పనిచేయడం కష్టమవుతుంది. అడ్వాన్స్‌డ్ సిర్రోసిస్ అనేది ఆరోగ్యానికి మంచిది కాదు.సిర్రోసిస్ వల్ల లివర్‌కి చాలా నష్టం జరుగుతుంది. కానీ, దీనిని ముందుగానే గుర్తించి ట్రీట్‌మెంట్ తీసుకుంటే లివర్‌ని కొంతవరకైనా కాపాడుకోవచ్చు. కొన్నిసార్లు ఇది రివర్స్ కూడా అవుతుంది.

**లివర్ ఏం చేస్తుందంటే..**

లివర్ సాధారణంగా పిత్త ఉత్పత్తి, విసర్జన, కొలెస్ట్రాల్, హార్మోన్లని విసర్జించడం సహా, అనేక శారీరక విధులను నిర్వహిస్తుంది. అందువల్ల లివర్‌కి ఏదైనా సమస్య వస్తే శరీరంలో ఇతర పనులన్నీ ఆగిపోతాయి.

**లివర్ ప్రాబ్లమ్స్ స్టేజెస్..**

సాధారణంగా వివిధ రకాల కాలేయ వ్యాధులు ఉన్నాయి. వీటిని నాలుగు దశలుగా విభజిస్తారు.

**వాపు..** లివర్ ప్రాబ్లమ్స్ స్టార్టింగ్ స్టేజ్‌లో కాలేయం వాపు ఉంటుంది. కొన్నిసార్లు రక్తంలో టాక్సిన్స్ ఎక్కువగా ఉండడం వల్ల కూడా ఈ సమస్య ఉంటుంది.

**ఫైబ్రోసిస్..** కాలేయ వాపుని ట్రీట్‌మెంట్ చేయకుండా వదిలేస్తే ఇది లివర్‌పై మచ్చలను ఏర్పరుస్తుంది. దీనినే ఫైబ్రోసిస్ అంటారు.

**సిర్రోసిస్..** సిర్రోసిస్ అనేది ఇబ్బందికర సమస్య. ఈ స్టేజ్‌లో లివర్‌పై ఎక్కువ మచ్చలు ఏర్పడతాయి. ఇది కణాల క్షీణత, వాపు, కణజాలం ఫైబరస్ గట్టిపడటం ద్వారా విడదీయడం జరుగుతుంది.

**లివర్ ఫెయిల్యూర్..** ఇది లాస్ట్ స్టేజ్. లివర్ పూర్తిగా పనిచేయడం ఆగిపోయినప్పుడు ఇది ఏర్పడుతుంది. ఈ స్టేజ్‌లో లివర్ దానంతట అది కోలుకోదు. లివర్‌ని మారుస్తారు.

**లక్షణాలు..** కొన్నిసార్లు లివర్ ప్రాబ్లమ్స్ ఎలాంటి లక్షణాలని చూపించవు. వీటి విషయంలో జాగ్రత్త అవసరం. అయినా కొన్ని లక్షణాల ద్వారా దీనిని గుర్తించొచ్చు.

అలసట, రక్తస్రావం, ఆకలిలేక పోవడం, కాళ్ళు, పాదాల్లో వాపు, వికారం, బరువు తగ్గడం, చర్మంపై దురద, చర్మం, కళ్ళు పసుపు రంగులోకి మారడం, మీ పొత్తికడుపులో ద్రవం చేరడం, అరచేతులు ఎర్రగా మారడం, చర్మంపై రక్తనాళాలు తేలడం, మహిళలకి ఇరెగ్యులర్ పీరియడ్స్, పురుషుల్లో కోరికలు తగ్గడం, గందరగోళం, నీరసం, అస్పష్టంగా మాట్లాడడం.

**వీటితో పాటు...**

UK నేషనల్ హెల్త్ సర్వీసెస్(NHS) ప్రకారం మరికొన్ని..

రక్తం వాంతులు, మలం రంగు మారడం.

గోర్లలో మార్పులు కూడా ఉంటాయి. సోహాగ్ యూనివర్శిటీలోని డెర్మటాలజీ పరిశోధన ప్రకారం ఇమ్యూనిటీ తగ్గడం, ఐరన్ డెఫీషియన్సీ, అనీమియా వల్ల కూడా గోర్లలో మార్పులు వస్తాయి.

అయితే, హెల్త్ బాడీ ప్రకారం, లివర్ ప్రాబ్లమ్స్‌ని గుర్తించేందుకు వారి గోర్లు కూడా కొన్ని లక్షణాలను సూచిస్తాయని తెలుస్తోంది. గోళ్ళ రంగు, మందం పరిశీలించడం చాలా ముఖ్యం.

ఈ లక్షణాలలో ఏ కొన్ని కనిపించినా కచ్చితంగా వెంటనే మీ డాక్టర్‌ని కలిసి పరీక్షించుకోవడం మంచిది.

**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..**

మీకు లివర్ ప్రాబ్లమ్స్ ఉంటే ఆల్కహాల్ తీసుకోవద్దు.

మంచి ఫుడ్ తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు ఎక్కువగా మీ డైట్‌లో చేర్చుకోవాలి.

తృణధాన్యాలు, ప్రోటీన్ ఫుడ్స్ తీసుకోవడం మంచిది.

ఫ్యాట్, ఫ్రైడ్ ఫుడ్ తీసుకోవడం తగ్గించండి.

హెల్దీ వెయిట్ మెంటెయిన్ చేయండి.

శరీరంలో ఉండే అదనపు కొవ్వు లివర్‌కి అస్సలు మంచిది కాదని గుర్తుపెట్టుకోండి. బరువు తగ్గడం కోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో డాక్టర్‌ని అడిగి తెలుసుకోండి.

హెపటైటిస్ ఉంటే తగ్గించుకునే ప్రయత్నం చేయండి.

ఇంజెక్షన్స్ తీసుకున్నప్పుడు.. వాటిని మీకు మాత్రమే వేస్తున్నారని నిర్ధారించుకుని వేయించుకోండి.

అసురక్షిత శృంగారం వల్ల హెపటైటిస్ బి, సి రిస్క్ పెరుగుతుంది.

హెపటైటిస్ వ్యాక్సినేషన్ గురించి డాక్టర్‌తో మాట్లాడి తెలుసుకోండి. ఆయన సలహాలతో సమస్యని తగ్గించుకునే ప్రయత్నం చేయండి.

# చికెన్ ఎక్కువగా తింటున్నారా..?



నాన్‌వెజ్ ప్రియులలో.. చికెన్‌కు ఉన్న క్రేజ్ అంతా, ఇంతా కాదు. చికెన్‌తో చేసిన ఏ ఐటెం అయినా ఇష్టంగా లాగించేస్తారు. చికెన్ ఫ్రై, చికెన్ కర్రీ, గ్రిల్ చికెన్, గోంగూర చికెన్, చికెన్ బిర్యాని.. రకరకాల టేస్ట్‌లను ప్రతి రోజూ ఎంజాయ్ చేస్తూ ఉంటారు. ఇతర మాంసాలతో పోలిస్తే చికెన్ సరసమైన అందుబాటు ధరలో లభిస్తుంది. దీంతో చాలా మంది కనీసం వారానికి ఒక్కసారైనా తింటారు. కొంతమంది అయితే, ముక్క లేనిదే ముద్ద దిగదు అన్నట్లు రోజూ తినేవారు కూడా ఉన్నారు. అయితే, రోజూ చికెన్ తినేవాళ్ల ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అతిగా చికెన్ తింటే ఆరోగ్య సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. సాధారణంగా చికెన్ తింటేనే మన బాడీలో ప్రొటీన్స్ లెవల్ పెరుగుతాయి. ఈ ప్రొటీన్స్ వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. వారానికి రెండు మూడు సార్లు చికెన్ తింటే ఫర్వాలేదు కానీ, వారంలో 3 లేదా 4సార్ల కంటే ఎక్కువ సార్లు తింటే అటువంటి వారికి ఖచ్చితంగా అనారోగ్య సమస్యలు తప్పవని అంటున్నారు.

**ఫుడ్ పాయిజన్..**

చికెన్ పై సాల్మొనెల్లా, క్యాంపీలోబాక్టెర్ బ్యాక్టీరియా ఉంటాయి. అందుకే దీన్ని తీసుకువచ్చిన రెండు మూడు గంటల్లో వండుకోవాలి. అలా కాకుండా ఫ్రిజ్‌లో పెట్టి కొద్దికొద్దిగా వండుకుంటూ ఉంటే ఈలోగా ఈ బ్యాక్టీరియా పెరిగి పాయిజనింగ్ అవుతుందిఆస్పత్రి . ఇది డయేరియా, నిమోనియా, ఊపిరి ఆడని సమస్యలకు కూడా దారితీస్తుంది.

**బరువు పెరుగుతారు..**

ప్రతిరోజూ చికెన్ తింటే.. త్వరగా బరువు పెరుగుతారని నిపుణులు చెబుతున్నారు. చికెన్‌లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది.. శరీరం బర్న్ చేయలేని అదనపు ప్రొటిన్.. కొవ్వు రూపంలో నిల్వ ఉంటుంది. దీనివల్ల త్వరగా బరువు పెరుగుతారు. ఒక అధ్యయనం ప్రకారం, మనం తీసుకునే డైట్‌కు, బరువు మధ్య సంబంధం ఉంటుంది. శాఖాహారుల కంటే నాన్-వెజ్ తినే వారి శరీర ద్రవ్యరాశి ఎక్కువగా ఉంటుంది.

**క్యాన్సర్ ముప్పు..**

చికెన్ ఎప్పుడు తిన్నా కర్రీలా చేసుకొని తినడం మేలు. చికెన్ ఫ్రై ఎక్కువగా తింటే.. క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా ఫ్రై తినవారికి.. క్యాన్సర్ ముప్పు ఇంకా ఎక్కువగా ఉంటుంది.

**యూరిక్ యాసిడ్ పెరుగుతుంది..**

శరీరంలో యూరిక్ యాసిడ్ మోతాదు మించితే కడుపులో మంట, కిడ్నీలో రాళ్లు, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, చేతుల వేళ్లు వాపు, మూత్రపిండాల సమస్యలు వచ్చే అవకాశం ఉంది. యూరిక్ యాసిడ్... మన శరీరం సహజంగా విసర్జించే వ్యర్థ పదార్థాల్లో ఇది కూడా ఒకటి. ఇది ఎప్పటికప్పుడు మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతుంది. అయితే విసర్జన సరిగా జరగకపోయినప్పుడు యూరిక్ యాసిడ్ రక్తంలోనే నిలిచిపోతుంది. క్రమంగా ఇవి స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోతాయి. చికెన్ ఎక్కువగా తీసుకుంటే.. యూరిక్ యాసిడ్ సమస్య వచ్చే ప్రమాదం ఉందని అంటున్నారు.

# మీరు నీళ్ళు తక్కువ తాగుతున్నారని చెప్పే సంకేతాలివే



ప్రతిరోజు మనం మన శరీరానికి ఎంత నీరు అవసరమో అంత నీరు కచ్చితంగా తాగి తీరాలి. నీరు తక్కువగా తాగితే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. శరీరం హైడ్రేటెడ్ గా ఉంచడంలో, మన ఆరోగ్యాన్ని కాపాడడంలో నీరు గణనీయమైన పాత్ర పోషిస్తుంది. అందుకే ప్రతి రోజు మనం తప్పకుండా గుర్తుపెట్టుకొని మరీ నీటిని తాగాలి. ఉదయం నిద్ర లేవడమే ప్రశాంతంగా కూర్చుని నీరు తాగడంతో ప్రారంభించాలి. రోజంతా మర్చిపోకుండా నీటిని తాగుతూ ఉండాలి.

నీళ్ళు తక్కువ తాగితే మొదట వచ్చే సమస్య ఇదే ఒకవేళ మనం నీరు తక్కువగా తాగుతున్నాము అంటే శరీరం కొన్ని అనారోగ్య సంకేతాలను చూపిస్తుంది. ఆ సంకేతాలను బట్టి మనం నీటిని ఎక్కువగా తాగాలి అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. మన శరీరం చూపించే ఆ అనారోగ్య సంకేతాలు ఏంటి అంటే.. నీరు తక్కువగా తాగితే ముఖ్యంగా మన మూత్రం రంగులో మార్పు వస్తుంది. మూత్రం రంగు మార్పు వస్తే, మూత్రం కాస్త మంటగా అనిపిస్తే మనం శరీరానికి కావలసినంత నీటిని తీసుకోవడం లేదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. ఆ తర్వాత అయినా కనీసం నీళ్లు తాగడం పై మనం శ్రద్ధ పెట్టాలి.

నీరు తక్కువ తీసుకుంటే తలనొప్పితో పాటు ఈ సమస్యలు నీరు తక్కువగా తీసుకుంటున్నట్లు అయితే మనం తరచుగా తలనొప్పికి గురవుతూ ఉంటాం. ఎటువంటి కారణాలు లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు తలనొప్పి వస్తూ ఉంటే మనం నీళ్లు తాగడం లేదు అనే విషయాన్ని గుర్తించాలి. ఈ విధంగా వచ్చే తలనొప్పి మనం నీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల తగ్గుతుంది. ఇక మనం నీళ్లు తక్కువగా తీసుకుంటే మన చర్మం సాగినట్లుగా, డ్రై గా కనిపిస్తుంది. కాబట్టి మనం పుష్కలంగా నీటిని తీసుకోవడం వల్ల శరీరం బిగుతుగా, మాయిశ్చర్ తో కనిపిస్తుంది. ఇక ఈ విషయాన్ని గుర్తు పెట్టుకొని చర్మం సాగినట్లుగా ఉన్నా నీటిని ఎక్కువగా తీసుకోండి.

నీళ్ళు తక్కువగా తాగితే తిమ్మిర్లు, మలబద్ధకం కూడా ఇక నీటిని తక్కువగా తీసుకుంటున్నట్లు అయితే కాళ్లు, చేతులు తిమ్మిర్లు రావడం, లో బిపి తో బాధపడటం వంటి సమస్యలు వస్తాయి. నీళ్లు తక్కువగా తాగితే మన గుండె కొట్టుకునే విధానంలోనూ హెచ్చుతగ్గులు రావడం సంభవిస్తుందని చెబుతున్నారు. అంతేకాదు నీళ్లు తక్కువగా తాగడం వల్ల మలబద్ధకంతో ఇబ్బంది పడే అవకాశం కూడా ఉంటుందని చెబుతున్నారు. కాబట్టి శరీరంలో ఇన్ని సమస్యలకు మనం సరిగా నీళ్లు తాగకపోవడమే కారణం అన్న విషయాన్ని గుర్తుంచుకొని పుష్కలంగా నీటిని తాగితే అనేక అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఆరోగ్యంగా జీవించవచ్చు.

# చలి కాలం ఈ పదార్థాలు తీసుకోండి



రాష్ట్రంలో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. కొన్ని చోట్ల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో పిల్లలు, వృద్ధులు చాలా ఇబ్బంది పడుతున్నారు. చాలా వాతావరణం చల్లగా ఉండడంతో జలుబు, దగ్గు, జ్వరం బారిన పడుతున్నారు. ఇలాంటి సమయాల్లో పౌష్టికాహారం తీసుకంటే అనారోగ్యం దరి చేరాదు. ముఖ్యంగా జలుబు చేస్తే రోగనిరోధక శక్తి తగ్గినట్లుగా.. ఇబ్బంది పడుతుంటారు. అందుకే పలు రకాల ఆహారాలు తీసుకోవడం ద్వారా రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చు.


పైనాపిల్ జ్యూస్ పైనాపిల్ లో మాంగనీస్, కాపర్, విటమిన్ బీ6, సీ పుష్కలంగా ఉంటాయి. అలాగే ఐరన్, కాల్షియం, జింక్, విటమిన్ కేతోపాటు కోలిన్ లభిస్తాయి. ఇవి శరీరానికి శక్తిని అందించి రోగల బారిన పడకుండా చేస్తాయి. పైనాపిల్ తీసుకోవడం వల్ల జీర్ణక్రియ శక్తి పెరుగుతోంది. ఆస్తమాను కూడా అదుపులో ఉంచుతుంది.

నిమ్మరసం రోగ నిరోధ శక్తి ఉండాలంటే నిమ్మరసం తప్పకుండా తీసుకోవాలి. నిమ్మరసంలో విటమిన్ సీ, కాల్షియం, మెగ్నిషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మన రోగనిరోధక శక్తిని పెంచుతోంది. నిత్యం ఉదయాన్నే గోరువెచ్చటి నీటిలో నాలుగు చుక్కల నిమ్మరసం కలుపుకుని తాగడం మంచిది.

యాపిల్ జ్యూస్ యాపిల్స్ చలి కాలం తక్కువ ధరకు దొరుగుతాయి. ఈ యాపిల్ జ్యూస్‌లో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా, బలంగా ఉండేందుకు ఆపిల్ జ్యూస్ ఉపయోగపడుతుంది. రోజూ యాపిల్ జ్యూస్ తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

దానిమ్మ దానిమ్మ రసంలో యాంటీ ఆక్సిడెంట్లు ఉండి శరీరంలోని కణాలు డ్యామేజి కాకుండా, ఇన్ఫమేషన్ రాకుండా చేస్తుంది. వ్యాధినిరోధక శక్తిని పెంచుతోంది. ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచడంతో పాటు శ్వాస వ్యవస్థలో ఇన్‌ఫెక్షన్లు రాకుండా చేస్తుంది.

# చలికాలంలో పంటినొప్పితో బాధపడుతున్నారా..?



చలికాలంలో ఉండే విపరీతమైన చలి కారణంగా దంత సమస్యలతో పాటు పంటినొప్పితో కూడా చాలా మందిని ఇబ్బంది పెడుతుంది. సాధారణంగా అయితే ఎన్ని మందులు వాడినా ఈ సమస్య అంత త్వరగా తగ్గదు. సమస్య పెద్దది అయ్యే వరకు మనలో చాలామంది మన నోటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించరు. అలా చలిలో పంటి నొప్పులతో బాధపడుతూనే ఉంటారు. వర్షకాలంలో, ఎండాకాలంలో కూడా చాలా మందిని ఈ సమస్య వెంటాడుతుంది. బిజీబిజీగా ఉండే జీవనశైలి కారణంగా కూడా ఇలాంటి సమస్యలు వస్తుంటాయి. మనం తినే తినే ఫుడ్ కూడా ఇందుకు కారణంగా మారే అవకాశం ఉంది.

అయితే చలికాలంలో కాకుండా ఇతర కాలలో ఈ సమస్యకు ప్రధాన కారణం ఆహారం తిన్న తర్వాత నోటిని శుభ్రం చేయకపోవడంతో ఇలాంటి సమస్య వస్తుంది. రాత్రి సమయంలో బ్రష్ చేయకపోవడం కూడా ఇందుకు ఒక కారణం. ఫలితంగా దంతాలలో పురుగులు చేరుతాయి. మీరు కూడా పంటినొప్పి, పంటి తీపులతో ఇబ్బంది పడుతుంటే..

కొబ్బరి నూనె: కొబ్బరి నూనెను పంటి కావిటీస్‌ను వదిలించుకోవడానికి ఉపయోగించవచ్చు. దీని కోసం మీరు ఒక చెంచా స్వచ్ఛమైన కోల్డ్ ప్రెస్డ్ కొబ్బరి నూనెను తీసుకోండి. ఈ నూనెను పుక్కిట పట్టండి. ఈ నూనెను సుమారు 10 నుంచి 15 నిమిషాల పాటు పుక్కిలించండి. ఆ తరువాత ఉమ్మేయండి.

లిక్కర్ రూట్: లైకోరైస్ రూట్ సమస్యను తగ్గించడానికి అద్భుతమైన పరిష్కారం అని చెప్పవచ్చు. దీని కోసం లిక్కరిస్ ముక్క తీసుకొని పౌడర్ చేయండి. బ్రష్‌తో ఈ పొడిని పంటికి అప్లై చేయడం ద్వారా దంతాలను శుభ్రం చేసి.. ఆపై నీటితో శుభ్రం చేసుకోండి.

వేప పుళ్ళు: మీరు దంతాలను శుభ్రం చేయడానికి వేప పుళ్ళను కూడా ఉపయోగించవచ్చు. దంతాలు శుభ్రంగా ఉంచుకునేందుకు వేప ఎంతగానో సహాయపడుతుంది. మీరు ఈ వేప పుళ్లను బ్రష్‌గా కూడా ఉపయోగించవచ్చు. నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వేప కొమ్మలతో దంతాలను శుభ్రం చేసుకుంటారు. అందుకు వేపలోని ఔషధ గుణాలే కారణం.

లవంగ నూనె: లవంగ నూనె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. లవంగ నూనె 2-3 చుక్కలను పత్తిని ఉపయోగించి జోడించండి. మీరు రాత్రికి లవంగ నూనెను అప్లై చేయవచ్చు. ఇది కాకుండా లవంగం నూనెలో కాటన్ వేసి పిప్పి పన్ను మీద ఉంచండి. ఈ రెమెడీని క్రమం తప్పకుండా చేయడం ద్వారా సమస్య త్వరగా నయమవుతుంది.

వెల్లుల్లి: పిప్పి పన్ను సమస్య,పంటి నొప్పిని తొలగించడానికి వెల్లుల్లి నూనెను ఉపయోగించవచ్చు. దీని కోసం మీరు 7 నుంచి 8 మొగ్గలు వెల్లుల్లిని మెత్తగా చేసి, పిప్పి పన్ను ఉన్న చోట లేదా నొప్పి ఉన్న చోట అప్లై చేయండి. 10 నుంచి 15 నిమిషాలు అలాగే ఉంచి. ఆ తర్వాత కడిగేయాలి.

# అసాంఘిక కార్యక్రమాలపై పోలీసులు విస్తృతంగా దాడి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ గౌతమి శాలి, వారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది జనవరి 16 న కనుమ పండుగ సందర్భంగా కోడిపందాలు, జూదం, గుండాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, కేసులు నమోదు చేశారు.అనకాపల్లి జిల్లా పోలీసులు జూదం, కోడి పందాలు, గుండాట ఆడుతున్న వారిపై జిల్లావ్యాప్తంగా విస్తృతంగా దాడులు నిర్వహించి 30 కేసులు నమోదు చేసి, 105 మందిని అరెస్ట్ చేసి, రూ.1,01,153/- నగదు, 47 పందెం కోళ్ళు జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# 4వ జోన్ లో బహిరంగ వేలం ప్రకటన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 4వ జోన్ కు సంబంధించిన దిగువ తెలుపబడిన దుకాణాలకు, కల్యాణ మండపాలకు క్యాంటీన్ కు తేదీ. 28-01-2023న ఉదయం 11.00గంటలకు జోన్-4 కార్యాలయంలో బహిరంగ వేలం జరుపబడునని జోనల్ కమిషనర్ చక్రవర్తి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. 31వ వార్డులో టిఎస్ఆర్ వాణిజ్య సముదాయం (మొదటి అంతస్తు)లో 4(యస్.బి), 5, 6, 7, 10, 11, 14, 12(ఎస్.టి), 16(డబ్ల్యు.ఎం.), 17(జనరల్),18( ఎస్ సి), కింద అంతస్తులో 46, 47(జనరల్), వార్డు నెంబర్- 35లో స్ప్రింగ్ రోడ్డు వద్ద ఉన్న డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయం కింద అంతస్తులో 9, 10, 11, 12 (జనరల్), 15(ఎస్.సి.), మొదటి అంతస్తులో-1( ఎస్.సి), 2(ఎస్.సి), 3 నుండి 7వరకు, 9 నుండి 14, 15 (జనరల్), పూర్ణ మార్కెట్ మెయిన్ రోడ్ లో ఉన్న బుబాస్ ఫర్నిచర్ వాణిజ్య సముదాయం దుకాణం నెంబర్-2 (గ్రౌండ్ ఫ్లోర్), మొదటి అంతస్తు దుకాణం నెంబర్లు 5, 6 (మూడు షాపులు కలిపి ఒకే షాపుగా) వేలం వేయబడును. వార్డు నెంబర్-31లో జగదాంబ వాణిజ్య సముదాయం నందు 1, 2, 3, 4, 5, 14, 13(ఎస్.టి), వార్డు నెంబర్-35లో ఓల్డ్ బస్టాండ్, పేజ్-2 దుకాణం నెంబర్లు 1 నుండి 6, 8, 10, 11,13, 14, 15(జనరల్), 7(ఎస్.సి), 9(ఎస్.టి), 12(ఎస్.సి), వార్డు నెంబర్-39లో లక్ష్మీ టాకీస్ దగ్గర పద్మ నగర్ వాణిజ్య సముదాయములో 6, 11, 12(జనరల్), 8(ఎస్.సి), 31వ వార్డులో జోన్-4 జివిఎంసి ఆఫీసు వద్ద సూర్యాభాగ్ వాణిజ్య సముదాయం నందు మొదటి అంతస్తు దుకాణం-9, వార్డు నెంబర్-37లోని రెల్లివీధి వాణిజ్య సముదాయంలోని దుకాణం నెంబర్-1, అంబేద్కర్ కళ్యాణ మండపం, వార్డు నెంబర్-28లో మీ-సేవ బిల్డింగ్(ఆర్కె బీచ్) దుకాణం నెంబర్-1, వార్డు నెంబర్ - 39లో హెచ్ జి ఆంగ్లో ఇండియన్ కళ్యాణ మండపం, ఎవిఎన్ కాలేజ్ షాప్ రూములు, 1 నుండి 4 (స్థానిక ఎస్ఎల్ఎఫ్ గ్రూప్ వారు మాత్రమే), రామ కృష్ణ రైతు బజార్, రెల్లి వీధి ఫిష్ మార్కెట్(రోడ్ సైడ్), ఎస్విపి పూర్ణా మార్కెట్, జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఉన్న క్యాంటీన్ కు బహిరంగ వేలంపాట నిర్వహించబడును. కావున ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు పైన తెలుపబడిన తేదీలలో 4వ జోనల్ కార్యాలయంలో జరుగు వేలంపాటలో పాల్గొన వలసినదిగా జోనల్ కమిషనర్ తెలియజేశారు. పూర్తి వివరాలు కొరకు 4వ జోన్ కార్యాలయపు పనివేళలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు పర్యవేక్షణ అధికారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది.

# 600 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సంక్రాంతి పర్వదినం సందర్భంగా పట్టణంలోని విశాఖ ఫైనాన్స్ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో 600 మందికి దుప్పట్ల పంపిణీ జరిగింది .ఈ సంస్థ చేస్తున్న సేవ కార్యక్రమాల్లో భాగంగ ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ బొడ్డేడ ఆదినారాయణ , గౌరవ అధ్యక్షులు బొడ్డేడ జోగి నాయుడు అధ్యక్షులు ఎస్ ఎస్ ఎస్ నారాయణ, కార్యదర్శి ఆళ్ల జగన్ , కోశాధికారి కొణతాల నాయుడు , ఉపాధ్యక్షులు ఎస్ ఎస్ టి కోటి గోపాలకృష్ణ , సహాయ కార్యదర్శి విల్లూరి హరికృష్ణ కొణతాల బలరామకృష్ణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# వందే భారత్ ట్రైన్ కు స్వాగతం పలికిన ఎంపీ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా) ప్రారంభించిన వందే భారత్ ట్రైన్ అనకాపల్లి స్టేషన్లో ట్రైన్ కు అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి.వి సత్యవతమ్మ డాక్టర్ విష్ణుమూర్తి దంపతులు స్వాగతం పలికారు. అనంతరం సత్యవతి దంపతులు ట్రైన్ లో వాల్తేర్ డివిజన్ డిఆర్ఎం అనూప్ కుమార్ శతాపతితో కలిసి విశాఖపట్నం వరకు ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ యు సి సి సభ్యులు బొడ్డు శ్రీరామ్ మూర్తి , శ్రీనాథ్ శ్రీనివాసరావు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేట్ రిపబ్లిక్ సేల్, 2023 జనవరి 15 నుండి 20 వరకు ప్రతి ఒక్కరి కోసం భారీ పొదుపు !

**నేషనల్, (విశాఖ సమాచారమ్):** అమెజాన్ ఇండియా, ప్రజాదరణ పొందిన తమ 'గ్రేట్ రిపబ్లిక్ డే సేల్'ను జనవరి 15 మొదలుకుని జనవరి 20, 2023 వరకు, జనవరి 14 నుండే 24 గంటలు ముందస్తు యాక్సెస్‌ను ప్రైమ్ సభ్యులకు కల్పిస్తూ ప్రకటించింది. హస్తకళలవారు మరియు నేతపనివారు, మహిళా ఎంటర్ప్రెన్యూర్లు, స్టార్ట్-అప్‌లు, బ్రాండ్‌లు, స్థానిక దుకాణాలు ఆఫర్ చేసే స్మార్ట్‌ఫోన్లు, వినియోగదారుల ఎలక్ట్రానిక్స్, కిరాణాసామాగ్రులు, ఫ్యాషన్ మరియు సౌందర్యసాధనాలు గృహ మరియు వంటగది సామాగ్రులు, భారీ ఉపకరణాలు, టివిలు ఇంకా మరెన్నో విభాగాలకు చెందిన విక్రేతలు అందించే లక్షలాది వస్తుసామాగ్రుల నుండి కస్టమర్లు షాపింగ్ చేసుకోవచ్చు.

స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్ మరియు సౌందర్యసాధనాలు, కిరాణా సామాగ్రులు, గృహ మరియు వంటగది సామాగ్రులు, భారీ ఉపకరణాలు, టివిలు, దైనందిన అవసరాలు ఇంకా మరెన్నో సామాగ్రుల పై విక్రేతలచే బ్రహ్మాండమైన డీల్స్

ప్రైమ్ సభ్యులకు 24 గంటల ముందుగా, 2023 జనవరి 14 12:00 నుండి యాక్సెస్ లభిస్తుంది.

మొబైల్ ఫోన్లు మరియు యాక్సెసరీల పై 40% వరకు తగ్గింపు, అమెజాన్ ఫ్యాషన్ మరియు సౌందర్యసాధనాల పై 80% వరకు తగ్గింపు, అమెజాన్ ఫ్రెష్ సూపర్‌సేవర్లు (బిగ్ బ్యాక్ బిగ్ సేవింగ్స్) పై 50% వరకు తగ్గింపు, ఆహారం మరియు పానీయాల పై 55% వరకు తగ్గింపు

పసిపిల్లలు మరియు పెంపుడు జంతువుల ఉత్పత్తుల పై 60% వరకు తగ్గింపు, అమెజానన్ ఈకో, ఫైర్ టివి, కిండిల్ ఉపకరణాల పై 45% వరకు తగ్గింపు, గృహ మరియ వంటగది సామాగ్రుల పై 70% వరకు తగ్గింపు

SBI క్రెడిట్ కార్డులు మరియు ఈఎంఐ లావాదేవీల పై 10% తక్షణ బ్యాంకు డిస్కౌంట్, డెబిట్ మరియు క్రెడిట్ కార్డుల పైన, బజాజ్ ఫిన్‌సర్వ్, అమెజాన్ పే ఐసిఐసిఐ క్రెడిట్ కార్డ్, అమెజాన్ పే లేటర్ మరియు ఎంపిక చేసిన డెబిట్ మరియు క్రెడిట్ కార్డుల పై నో-కాస్ట్ ఈఎంఐ, ఎక్స్ఛేంజ్ ఆఫర్లు, ఇంకా మరెన్నో అందుబాటులో ఉండే ఫైనాన్స్ ఆప్షన్ల విస్తృత శ్రేణి కస్టమర్లకు అందుబాటులో ఉంటుంది.

# జనసేనతో టీడీపీ పొత్తు ఉన్నట్టా..లేనట్టేనా...

**అమరావతి:** టీడీపీ అధినేత ఏపీ ప్రతిపక్ష నేత చంద్రబాబు సంచలన ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల్లో 175కి 175 సీట్లు సాధించాలని టీడీపీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికే ఏపీ సీఎం వైసీపీ అధినేత వైఎస్ జగన్ వైనాట్ 175.. 175 ఎందుకు రావు.. 175కి 175 సీట్లు సాధించాలని ఎమ్మెల్యేలకు ఎంపీలకు మంత్రులకు ముఖ్య నేతలకు పిలుపునిస్తున్నారు. నా పని నేను చేస్తున్నా.. సరిగ్గా బటన్లు నొక్కుతున్నా.. మీ పని మీరు చేస్తే 175 సాధించడం సులువే అంటూ జగన్ ఉద్బోదిస్తున్నారు.ఈ నేపథ్యంలో సంక్రాంతి సంబరాలను జరుపుకోవ డానికి బాలయ్య కుటుంబం తన కుటుంబంతో సహా చంద్రబాబు తన స్వగ్రామం చిత్తూరు జిల్లాలోని నారావారి పల్లెకు వెళ్లిన సంగతి తెలిసిందే. అక్కడ ఘనంగా పండుగ సంబరాలు జరుపు కున్న చంద్రబాబు మీడియాతో మాట్లా డుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

వచ్చే ఎన్నికల్లో 175కి 175 సీట్లు సాధించాలని టీడీపీ శ్రేణులకు ఉద్బోదించారు. మరోవైపు ఇప్పటికే



టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వచ్చే ఎన్నికల్లో టీడీపీ 160 సీట్లు సాధిస్తుందని చెబుతున్నారు.ఇంకోవైపు వచ్చే ఎన్నికల్లో టీడీపీ జనసేన కలిసి పోటీ చేస్తాయని ప్రచారం జరుగుతోంది. విశాఖ పరిణామాల తర్వాత జనసేనాని పవన్ కళ్యాణ్ ను చంద్రబాబు కుప్పం పరిణామాల తర్వాత చంద్రబాబును పవన్ కళ్యాణ్ కలిశారు. ఈ సందర్భంగా వీరిద్దరి మధ్య అనేక అంశాలు చర్చకొచ్చాయని వార్తలు వచ్చాయి. ముఖ్యంగా పొత్తు దిశగానే ఇరు నేతలు పరోక్ష వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక ఓటును ఎట్టి పరిస్థితుల్లో చీలనివ్వబోనని పవన్ చెప్పిన సంగతి తెలిసిందే. మరోవైపు రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి అన్ని పార్టీలు కలసి రావాలని చంద్రబాబు సైతం పిలుపునిచ్చారు.గతంలో సైతం పొత్తుల విషయంలో చంద్రబాబు మాట్లాడుతూ తనది వన్ సైడ్ లవ్ అని టూ సైడ్ లవ్ ఉంటేనే పొత్తులు ఉంటాయని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

ఇటీవల శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జనసేన యువశక్తి సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ గౌరవప్రదంగా పొత్తులు ఉండాలని వ్యాఖ్యానించారు. గౌరవప్రదంగా ఉంటే మిత్రమ ప్రభుత్వం వస్తుందని.. లేదంటే జనసేనది ఒంటరి పోరాటమని తేల్చిచెప్పారు.

మరోవైపు టీడీపీ జనసేన పొత్తు కుదిరిందని అసెంబ్లీ స్థానాలు పార్లమెంటు స్థానాలు జనసేనకు ఇన్ని కేటాయించారంటూ ఒక ప్రచారం సాగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో చంద్రబాబు 175కి 175 స్థానాలు టీడీపీ గెలుచుకోవాలని చెప్పడం ఆసక్తికరంగా మారింది. మరి జనసేనతో పొత్తు లేనట్టేనా లేదంటే జనసేనతో కలిపే 175 సీట్లను టీడీపీ జనసేన సాధించాలనేది చంద్రబాబు ఉద్దేశమా అనేది తెలియడం లేదు. దీనిపైన స్పష్టత రావాల్సి ఉంటుందని అంటున్నారు.

# బీజేపీ అధ్యక్ష పదవికాలం పొడిగింపు



న్యూఢిల్లీ : భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా జేపీ నడ్డా పదవీ కాలాన్ని 2024 జూన్ వరకు పొడిగిస్తూ ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం మంగళవారం ఏకగ్రీవంగా తీర్మానించింది. బిహార్, మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఆయన నేతృత్వంలో పార్టీ బలపడినట్లు పేర్కొంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, పార్టీ అధ్యక్షుడు నడ్డాల నేతృత్వంలో 2024 లోక్‌సభ ఎన్నికల్లో గతం కన్నా ఎక్కువ స్థానాలను కైవసం చేసుకోగలమనే ధీమాను వ్యక్తం చేసింది.

బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, తమ పార్టీ జాతీయ అధ్యక్షునిగా జేపీ నడ్డా పదవీ కాలాన్ని 2024 జూన్ వరకు పొడిగించినట్లు తెలిపారు. 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల వరకు పార్టీ జాతీయ అధ్యక్షునిగా నడ్డా కొనసాగుతారని చెప్పారు. నడ్డా నాయకత్వంలో తాము బిహార్‌లో అత్యధిక స్ట్రైక్ రేటును సాధించామని, మహారాష్ట్రలో ఎన్డీయే విజయం సాధించిందని, ఉత్తర ప్రదేశ్‌లో తాము గెలిచామని, పశ్చిమ బెంగాల్‌లో తమ బలం పెరిగిందని చెప్పారు. అంతే కాకుండా గుజరాత్‌లో భారీ విజయాన్ని సాధించామని తెలిపారు.

మోదీ, జేపీ నడ్డాల నాయకత్వంలో 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ఎంపీ స్థానాల కన్నా ఎక్కువ స్థానాలు తమకు లభిస్తాయని చెప్పారు.

సోమవారం ప్రారంభమైన బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలు మంగళవారం ముగిశాయి. ఈ కీలక సమావేశంలో మోదీ, అమిత్ షాలతోపాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఈ సంవత్సరం 9 రాష్ట్రాల శాసన సభల ఎన్నికలు జరుగుతాయి. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరగనుండటంతో ఈ అసెంబ్లీ ఎన్నికలు అన్ని పార్టీలకు చాలా కీలకమైనవి.

2019లో బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన నడ్డా 2020లో పూర్తి కాలపు అధ్యక్ష పదవిని చేపట్టారు. అందరూ ఊహించినట్లుగానే ఆయనను ఆ పదవిలో కొనసాగిస్తూ ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం నిర్ణయించింది.

# తాను మధ్యతరగతి కుటుంబనుంచే వచ్చా

### వారి కష్టాలు తనకు బాగా తెలుసు.. నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ:** మధ్య తరగతి కుటుంబ నేపథ్యం నుంచే తాను వచ్చానని, వారి కష్టాలు తనకు బాగా తెలుసునని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం ఇంతవరకూ ఏ బడ్జెట్‌లోనూ మధ్యతరగతి వారిపై ఎలాంటి కొత్త పన్నులు విధించలేదని గుర్తుచేశారు. 5 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న ప్రజలపై ఎలాంటి పన్నులు విధించలేదన్నారు. రాబోయే బడ్జెట్‌లోనూ మధ్యతరగతి కోసం మోదీ ప్రభుత్వం మరింత చేయబోతోందని చెప్పారు. మరో మూడు వారాల లోపే కేంద్ర బడ్జెట్ ప్రకటించనున్న తరుణంలో మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి."మధ్యతరగతి వారు ప్రజారవాణా సంస్థలపై ఎక్కువగా ఆధారపడుతుంటారు. దీనిని దృష్టిలో ఉంచుకుని 27 ప్రాంతాల్లో మెట్రో తీసుకువచ్చాం. అలాగే ఎక్కువ మంది మధ్యతరగతి వారు ఉద్యోగాలు వెతుక్కునేందుకు ఒక సిటీ నుంచి మరో సిటీకి షిఫ్ట్ అవుతుంటారు. ఆ కారణంగా స్మార్ట్ సిటీల లక్ష్యంపై దృష్టి సారించాం. మధ్యతరగతి వారి కోసం మేము చేస్తున్న కృషి కొనసాగుతుంది" అని నిర్మలా సీతారామన్ చెప్పారు. ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనుండటం, 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇదే ఎన్డీయే సర్కార్ చివరి బడ్జెట్ కావడంతో పన్నుల ఉపశమనం, హెల్త్ కేర్, ఉద్యోగాలపై ఈ బడ్జెట్‌లో కేంద్రం ప్రత్యేక దృష్టి సారించవచ్చనే అంచనాలు ఉన్నాయి.

# యాక్ట్ ఫైబర్‌నెట్ నెట్ ఫ్లిక్స్ తో భాగస్వామ్యం తీసుకుంది

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** యాక్ట్ ఫైబర్‌నెట్, భారతదేశం యొక్క అతిపెద్ద ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్ ISP (ఇంటర్‌నెట్ సేవా ప్రదాత)లలో ఒకటి, నేడు, 2023ని ప్రారంభించడానికి, ప్రపంచలో అగ్రగామిగా ఉన్న వినోద సేవను ప్రసారం చేసే, నెట్ ఫ్లిక్స్‌తో కొత్త భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ACT ఫైబర్‌నెట్ యొక్క వినియోగదారులు ఎంచుకోబడ్డ దీర్ఘ-కాలిక ప్రణాళికల పైన ఏ అదనపు ఖర్చు లేకుండా Netflix ప్రాథమిక ప్రణాళికకు ప్రాప్యత పొందుతారు. ACT మరియు Netflix కట్ట ప్రయోజనాలు హైలైట్ చేయడానికి ఒటూగుడ్‌టుబిట్రూ ప్రచారాన్ని ACT మరియు Netflix విడుదల చేస్తాయి.

"మా అరుదైన యాక్ట్ సాంకేతికత మా వినియోగదారులకు వేగవంతమైన బ్రాడ్‌బ్యాండ్ వేగాలు, అంతరాయం లేని సేవ, మరియు ఉతమమైన ప్రసారం చేసే అనుభవాన్నికి సామర్థ్యానిచ్చే అధునాతన సమర్థతలను అందిస్తుంది. మా బ్రాండ్ వాగ్దనమైన ఫీల్ ది ఎడ్వాంటేజ్‌తో సహపంక్తిలో - మేము నెట్ ఫ్లిక్స్ తో భాగస్వామ్యం తీసుకునందుకు ఆనందిస్తున్నాము. ఈ భాగస్వామ్యం ద్వారా మా వినియోగదారులు మా కట్టలో భాగంగా ఏ అదనపు ఖర్చు లేకుండా Netflix సభ్యత్వానికి ప్రాప్యత పొందవచ్చు,"అన్నారు - రవి కార్తీక్, హెడ్ మార్కెటింగ్, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ మరియు ఇన్నోవేషన్ అట్రియా కన్వెర్జెన్స్ టెక్నాలజీస్ లిమిటెడ్

గౌరవ్ ప్రధాన్, డైరెక్టర్ ఆఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్, నెట్ ఫ్లిక్స్ ఇండియా, మరియు దక్షిణతూర్పు ఆసియా అన్నారు," ACT ఫైబర్‌నెట్‌తో మా అసమానమైన సంబంధాన్ని విస్తరించడానికి మేము ఎంతో సంతోషంగా ఉన్నాము. భారతదేశమంతటా ప్రాంతీయ మరియు భౌగోళిక కథల కోసం ఎక్కువ ఆశని మేము చూస్తున్నాము. తప్పక చూడాల్సిన కథల సేకరణ, విశాలమైన ప్రేక్షకులకు మరింత ప్రాప్యత వచ్చేట్టుగా ఈ కథలు నేపథ్యంలో డబ్బింగ్ మరియు సబ్‌టైటిల్స్ పైన మేము చేసిన పనితో పాటుగా ఉన్న కాంబినేషన్ పెరుగుతున్నది.

# న్యాయమూర్తుల ఎంపిక ప్రక్రియలో ప్రభుత్వం తరఫున ప్రతినిధులను చేర్చుకోవాలి



**న్యూఢిల్లీ:** న్యాయమూర్తుల నియామకాల వ్యవహారంలో సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి మధ్య కొన్ని రోజులుగా విభేదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వైపు నుంచి కీలక పరిమాణం చోటు చేసుకుంది. న్యాయమూర్తుల ఎంపిక ప్రక్రియలో.. హైకోర్టు సుప్రీంకోర్టు కొలీజియంల్లో ప్రభుత్వం తరఫున ప్రతినిధులను చేర్చుకోవాలని కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు.. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ కి లేఖ రాశారు. దీనివల్ల న్యాయ మూర్తుల నియామకాలు బదిలీల విషయంలో కొలీజియం తీసుకునే నిర్ణయాలు సిఫారసులను సమీక్షించడానికి తమకు అవకాశం ఉంటుందని కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించిన కొలీజియంలో ప్రభుత్వ ప్రతినిధులకు చోటు కల్పించాలని రిజిజు లేఖలో కోరారు. జడ్జీల నియామకాల్లో పారదర్శకత జవాబుదారీతనం గురించి ప్రజలకు తెలియజేయడం అవసరమని ఆయన లేఖలో పేర్కొన్నట్లు సమాచారం. ప్రస్తుతం దేశంలో న్యాయమూర్తులను నియమిస్తున్న కొలీజియం వ్యవస్థ రాజ్యాంగానికి అతీతమన్నట్లు సుప్రీంకోర్టు వ్యవహరిస్తోందని ఇటీవల ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకర్ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు హాట్ కామెంట్స్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో కేంద్రం సుప్రీంకోర్టు మధ్య అభిప్రాయభేదాలు మొదలయ్యాయి. న్యాయస్థానాల్లో కొండల్లా పేరుకుపోయిన కేసులకు కొలీజియం వ్యవస్థే కారణమన్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలు సైతం కాకరేపాయి.మరోవైపు ఈ విమర్శలకు సుప్రీంకోర్టు కూడా దీటుగా బదులిచ్చింది. కొలీజియం నచ్చకపోతే ఇంకో వ్యవస్థను తీసుకురావచ్చని ఇందుకు తమకు అభ్యంతరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించి కొలీజియం పునరుద్ఘాటించిన పేర్లను కేంద్రం వెనక్కి పంపడంపైనా సుప్రీంకోర్టు ఇటీవల తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసింది. అభ్యంతరం వ్యక్తం చేయడానికి ఎలాంటి కారణాలు లేకున్నా సిఫార్సులను అడ్డుకోవడం సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. కొలీజియం స్థానంలో కొత్త వ్యవస్థ వచ్చే వరకు ప్రస్తుతం ఉన్న చట్టాన్ని కచ్చితంగా అమలుపరచాల్సిందేనని పేర్కొంది.ఈ నేపథ్యంలో కొలీజియంలో ప్రభుత్వ ప్రతినిధులకు చోటు కల్పించాలంటూ కిరణ్ రిజిజు.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# చిరస్మరణీయుడు శాస్త్రవేత్త రామలింగస్వామి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సామాన్య కుటుంబంలో పుట్టి వ్యవసాయ రంగానికి అనేక మహెూన్నతమైన సేవలు అందించిన శాస్త్రవేత్త డాక్టర్ కొణతాల రామలింగస్వామి చిరస్మరణీయుడని సిపిఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక చంద్రశేఖర్ కళ్యాణమండపంలో జరిగిన దివంగత శాస్త్రవేత్త కొణతాల రామలింగస్వామి సంస్మరణ కార్యక్రమంలో వివిధ విభాగాల్లో సేవలందించిన వారికి అవార్డులు ప్రధానం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమాజంలో వ్యక్తులు నాలుగు ధర్మాలు పాటించేవారు సమాజంలో సజీవంగా నిలిచి ఉంటారన్నారు. అవి వృత్తి ధర్మం వ్యక్తి ధర్మం సామూహిక దర్మం సామాజిక ధర్మం అని వివరించారు. ఆ కోవకు చెందిన వ్యక్తి రామలింగస్వామి అని కొనియాడారు. అలాగే తండ్రి కి తగ్గ తనవిడిగా అనకాపల్లి గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకులుగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉపాధ్యాయ వృత్తిలో జాతీయస్థాయి అవార్డు కైవసం చేసుకున్న ఫణిభూషణ్ శ్రీధర్ను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఉత్తమఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంత ప్రధానఉపాధ్యాయుడు కే ఏ ఎన్వీఎస్ శంకర్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సమాజానికి ఉత్తమ సేవలు అందించిన వారికి లక్ష్మీనారాయణ అవార్డులను ప్రధానం చేశారు. వారిలో ఒక్క రూపాయికే వైద్యం అందిస్తున్న ధారా గంగాధర గుప్తా, ట్రైన్లో మహిళకు పురుడు పోసిన డాక్టర్ కేసరి స్వాతి రెడ్డి, సమాజ సేవకుడు లాల%శి% ఏసుబాబు, సంఘ సేవకుడు ఎస్సై జేనాగేశ్వరరావు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎర్ర చక్రవర్తి ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన రేజేటి శ్రీరాం స్వరూపులను లక్ష్మీనారాయణ సత్కరించి అవార్డులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కొణతాల లక్ష్మి పార్వతి, ప్రముఖశాస్త్రవేత్త కే వీరభద్రుడు మా స్మృతిలో మీ జ్ఞాపకాలు రచయిత పేకేటి శ్రీనివాసరావు , ట్రస్ట్ నిర్వాహకుడు కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్, కొణతాల ఉమామహేశ్వరరావు ,ఎస్ఎఫ్ఐ సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. మల్ల శైలజ వందన సమర్పణ గావించారు.

# నా వల్లే బీజేపీకి 104 సీట్లు- ఢిల్లీ గవర్నర్



ఢిల్లీలో కేజ్రివాల్ సర్కార్ కూ లెఫ్టి నెంట్ గవర్నర్ కూ మధ్య సాగుతున్న నిరంతర పోరు ఇవాళ పతాకస్థాయికి చేరుకుంది. ఆప్ సర్కార్ తీసుకునే ప్రతి నిర్ణయానికీ అడ్డుపడటమే లక్ష్యంగా లెఫ్టినెంట్ గవర్నర్ సాగిస్తున్న పోరుతో కేజ్రివాల్ కూడా అంతే దీటుగా బదులిస్తున్నారు. ఇవాళ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం పెట్టి మరీ గవర్నర్ తీరుపై కేజ్రివాల్ నిప్పులు చెరిగారు. టీచర్లను శిక్షణ కోసం ఫిన్లాండ్ పర్యటన వెళ్లేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినా గవర్నర్ అడ్డుపడటాన్ని కేజ్రివాల్ తీవ్రంగా తప్పుబట్టారు.

ఫిన్లాండ్ లో ఢిల్లీ ఉపాధ్యాయుల శిక్షణా పర్యటనను అడ్డుకున్నందుకు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాపై ఇవాళ సీఎం కేజ్రివాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ప్రజలు ఎన్నుకున్న తాము తీసుకుంటున్న నిర్ణయాల్ని అడ్డుకోవడానికి లెఫ్టినెంట్ గవర్నర్ ఎవరని కేజ్రివాల్ ప్రశ్నించారు. ఎవరీ లెఫ్టినెంట్ గవర్నర్ ? మన తలపై కూర్చున్నారు.. మన పిల్లలను ఎలా చదివించాలో నిర్ణయించడానికి ఈయన ఎవరు? ఈ వ్యక్తులు మన పిల్లలను చదువుకోకుండా చేశారు. మమ్మల్ని ఆపడానికి ఎల్జీకి అధికారం లేదు. జీవితంలో ఏదీ శాశ్వతం కాదు. .రేపు మనం కేంద్రంలో అధికారంలో ఉండవచ్చు, మా ఎల్జీతో కలిసి ఉండవచ్చు. మా ప్రభుత్వం ప్రజలను వేధించదు" అని కేజ్రివాల్ నిప్పులు చెరిగారు.

ఈ లెఫ్టినెంట్ గవర్నర్ (సక్సేనా) తరహాలో నా టీచర్లు కూడా హెూం వర్క్ చెక్ చేయలేదంటూ కేజ్రివాల్ విమర్శించారు. తన చేతిరాత, స్పెల్లింగ్స్ ను కూడా తప్పుబడుతున్నారంటూ కేజ్రివాల్ ఆరోపించారు. అదే సమయంలో డిసెంబర్ లో జరిగిన ఢిల్లీ కార్పోరేషన్ ఎన్నికల్లో బీజేపీ తన వల్లే 104 సీట్లు గెలుచుకుందని లెఫ్టినెంట్ గవర్నర్ గొప్పలు చెప్పుకున్నారని కేజ్రీవాల్ ఆరోపించారు.తన వల్లే ఎంసీడీ ఎన్నికల్లో బీజేపీ 104 సీట్లు గెలుచుకుందని, తాను లేకుంటే బీజేపీ 20 సీట్లు కూడా గెల్చుకునేదికాదని సక్సేనా చెప్పుకున్నట్లు కేజ్రివాల్ తెలిపారు.

# 28 నుంచి అత్యంత ప్రతిష్టాత్మక జీ-20 వర్కింగ్ గ్రూప్ సమావేశాలు



నగరంలో ఈ నెల 28 నుంచి జూన్ 17 మధ్య అత్యంత ప్రతిష్టాత్మక జీ-20 వర్కింగ్ గ్రూప్ సమావేశాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో భద్రతపై కార్యాలయంలో డీజీపీ అంజనీకుమార్ అధ్యక్షతన జీ-20 సెక్యూరిటీ సమన్వయ సమావేశం జరిగింది. సమావేశానికి రాష్ట్ర సీనియర్ పోలీస్ అధికారులతో పాటు, ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, రీజనల్ పాస్పోర్ట్ ఆఫీస్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సీఐఎస్ఎఫ్, ఎన్ఎస్జీ తదితర శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ప్రపంచంలోని 85 శాతం జీడీపీ, 75శాతం గ్లోబల్ వాణిజ్యాన్ని శాసించే 29 దేశాలు సభ్యులుగా ఉన్న అత్యంత ప్రతిష్టాత్మక జీ-20 దేశాల అధినేతల అత్యున్నత సమావేశం ప్రధాని నేతృత్వంలో సెప్టెంబర్లో జరుగనుందని తెలిపారు.ఈ అత్యున్నత సమావేశానికి ముందస్తుగా దేశంలోని 56 నగరాల్లో 215 వర్కింగ్ గ్రూప్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా హైదరాబాద్లో ఆరు సమావేశాలు జరగనున్నాయని వెల్లడించారు. జనవరి 28న తొలి సమావేశం జరగనుండగా, మార్చి 6,7, ఏప్రిల్ 26, 27, 28, జూన్ 7, 8, 9, జూన్ 15, 16 ,17న వివిధ మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో వర్కింగ్ గ్రూప్ సమావేశాలు జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశాలకు మంత్రులు, కార్యదర్శులు, జాయింట్ సెక్రెటరీ స్థాయి అధికారులు, నుంచి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.ఈ సమావేశాలు సజావుగా, ఎలాంటి భద్రతాపరమైన అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు భద్రతా విభాగాల మధ్య సమన్వయం అవసరమని అంజనీకుమార్ అన్నారు. ఈ సమావేశాలకు హాజరయ్యే ఉన్నతస్థాయి ప్రతినిధులు నగరంలో ప్రముఖ పర్యాటక ప్రాంతాలను కూడా సందర్శించే అవకాశం ఉందని, ఆయా ప్రాంతాల్లో విస్తృత భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ విషయంలో సమర్థవంతమైన సమన్వయం కోసం అంతర్గత వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకొని ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలని సూచించారు. ఈ సమావేశాలకు హాజరయ్యే ప్రతీ ఒక్కరి యాంటిడేన్స్లను పక్కాగా పరిశీలించాలని కోరారు.ప్రధానంగా ఎయిర్పోర్ట్, ప్రతినిధులు బస చేసే హెూటళ్లు, సమావేశాలు జరిగే ప్రాంతాల్లో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేయాలని హైదరాబ్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్లను ఆదేశించారు. ఎయిర్పోర్ట్తో పాటు నగరంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ డీజీలు అభిలాష బిస్త్, సంజయ్ కుమార్ జైన్, స్వాతి లక్రా, విజయ కుమార్, నాగిరెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, హైదరాబాద్ అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్, డీఐజీ తఫ్సీర్ ఇక్బాల్, ట్రాఫిక్ అడిషనల్ సీపీ సుధీర్ బాబు, హెూం మంత్రిత్వ శాఖ ఎస్ఐబీ డీడీ సంబల్ దేవ్, రాజీవ్ గాంధీ ఎయిర్పోర్ట్ జీఎస్ఓ భారత్ కందార్, డిప్యూటీ పాస్ పోర్ట్ ఆఫీసర్ ఇందు భూషణ్ లెంక, ఎన్డీఆర్ఎఫ్ దామోదర్ సింగ్, సీఐఎస్ఎఫ్కు చెందిన సింగనరామ్, ఎన్ఎస్జీ కల్నల్ అలోక్ బిస్త్, జీఏడీ ప్రోటోకాల్ అధికారి కే తదితర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరుతున్న మంగళగిరి వైసీపీ నేత



ఏపీలో అప్పుడే ఎన్నికల సందడి నెలకొంది. ముఖ్యమంత్రి జగన్ ముందస్తు ఎన్నికలకు వెళ్లబోతున్నారనే ప్రచారం రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా జరుగుతోంది. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఇప్పటికే పూర్తి స్థాయిలో ఎన్నికల వ్యూహరచనలో మునిగిపోయాయి. మరోవైపు, మంగళగిరి నియోజకవర్గంలో వైసీపీకి షాక్ తగిలింది. మంగళగిరి మున్సిపల్ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత కాంద్రు శ్రీనివాసరావు టీడీపీలో చేరబోతున్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమక్షంలో ఆయన పసుపు కండువా కప్పుకోనున్నారు.

కాంద్రు శ్రీనివాసరావు టీడీపీలో చేరుతున్న సందర్భంగా మంగళగిరిలో భారీగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. మరోవైపు ఈ ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు తొలగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులకు, టీడీపీ శ్రేణులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అధికారుల శైలిని నిరసిస్తూ టీడీపీ శ్రేణులు నిరసనకు దిగాయి. వాస్తవానికి కాంద్రు శ్రీనివాసరావు వైసీపీలో పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్నారు. అయినప్పటికీ తనకు తగిన గుర్తింపు కానీ, సముచిత స్థానం కానీ లభించలేదని ఆయన అసహనంతో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన పార్టీ మారేందుకు సిద్ధమయ్యారు.

# నేడు సాంసద్ ఖేల్ మహాకుంభ్ 2022-23 రెండో దశను ప్రారంభించనున్న ప్రధానమంత్రి

**విజయవాడ, (పీఐబీ):** బస్తీ జిల్లా లో ఏర్పాటు చేసిన సాంసద్ ఖేల్ మహాకుంభ్ 2022-23 యొక్క రెండో దశ ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 జనవరి 18 వ తేదీ నాడు మధ్యాహ్నం పూట ఒంటి గంట వేళ లో వీడియో కాన్ఫరెన్స్ మాధ్యం ద్వారా ప్రారంభించనున్నారు. బస్తీ లోక్ సభ నియోజకవర్గం ఎంపి శ్రీ హరీశ్ ద్వివేదీ బస్తీ జిల్లా లో సాంసద్ ఖేల్ మహాకుంభ్ ను 2021వ సంవత్సరం నుండి నిర్వహిస్తూ వస్తున్నారు.

సాంసద్ ఖేల్ మహాకుంభ్ 2022-23 ను రెండు దశల లో నిర్వహించడం జరుగుతున్నది. ఒకటో దశ ను 2022 డిసెంబర్ 10 వ తేదీ మొదలుకొని 16 వ తేదీ వరకు నిర్వహించడమైంది. రెండో దశ ను 2023 జనవరి 18 వ తేదీ నుండి 28 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది.

కుస్తీ, కబడ్డీ, ఖో ఖో, బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, హాకీ, వాలీబాల్, హ్యాండ్ బాల్, చదరంగం, కేరమ్స్, బాడ్ మింటన్, టెబుల్ టెనిస్ మొదలైన ఇండోర్ మరియు అవుట్ డోర్ స్పోర్ట్ స్ లో వివిధ పోటీలు ఖేల్ మహాకుంభ్ లో భాగం గా ఉంటాయి. ఇవి కాక విడి గా, వ్యాస రచన, చిత్రలేఖనం, రంగవల్లుల ను తీర్చిదిద్దడం వంటి వాటి లో పోటీల ను కూడా ఖేల్ మహాకుంభ్ లో భాగం గా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఖేల్ మహాకుంభ్ అనేది బస్తీ జిల్లా తో పాటు ఇరుగు పొరుగు ప్రాంతాల యువతీ యువకుల కు క్రీడల లో వారి యొక్క ప్రతిభ ను చాటుకోవడాని కి ఒక అవకాశాన్ని మరియు ఒక వేదిక ను అందించేటటువంటి ఒక నూతన కార్యక్రమం మాత్రమే కాకుండా క్రీడల ను వృత్తి ప్రధానమైన ఐచ్ఛికం గా కూడా ఎంచుకోవడం లో వారి కి ప్రేరణ ను ఇస్తున్నది. ఈ కార్యక్రమం ఆ ప్రాంత యువత లో క్రమశిక్షణ, ఒక జట్టు వలె కలసికట్టు గా శ్రమించడం, ఆరోగ్యకరమైన స్పర్థ, ఆత్మ విశ్వాసం, ఇంకా జాతీయత భావన లను అలవరచడానికి చేపడుతున్న ఒక ప్రయాస గా కూడా ఉంది.

# బొజ్జన్న కొండ వద్ద ఘనంగా మహా బౌద్ధ మేళ



## పంచ శీల శాంతి ర్యాలీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలం,శంకరం గ్రామంలో గల అత్యంత ప్రాచీన కాలం నాటి ప్రముఖ బౌద్ధ పర్యాటక క్షేత్రం " బొజ్జన్న కొండ " వద్ద నిర్వహించిన " బౌద్ధ మే ళా " కనుమ పండుగ రోజు అయిన అత్యంత ఘనంగా జరిగింది. ముందుగా కొండ క్రింద మెట్ల నుండి కొండ పైకి బౌద్ధ పతాకాలతో బౌద్ధ సంఘాల సభ్యులు,బౌద్ధ భిక్షువులతో కలిసి పంచ శీల శాంతి ర్యాలీ నిర్వహించారు.. అనంతరం కొండపై గల బౌద్ధ స్తూపం వద్ద " భగవాన్ బుద్ధునికి " బౌద్ధ భిక్షువులు బౌద్ధ ఉపాసకులతో కలసి బుద్ధుని విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి కలువ పూలుతో అలంకరించి ప్రత్యేక పూజలు,ప్రార్ధనలు నిర్వహించారు.అనంతరం కొండ దిగువ ప్రాంగణం లో జరిగిన సమావేశం లో " ప్రముఖ బౌద్ధ భిక్షువులు వెనరబుల్ అయుపాల మహా థేరో ( మయన్మార్..బర్మా ) ,వెనరబుల్ ఘోషిత భంతేజీ ( అరుణా చల్ ప్రదేశ్ ) లు మాట్లాడుతూ ఈ బొజ్జన్న కొండ అతి పురాతన కాలంలో అప్పటి బౌద్ధ భిక్షువులచే నిర్మించ బడిందని అలాగే ఈ బౌద్ధ క్షేత్రం ప్రముఖ బౌద్ధ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లిన ప్రముఖ బౌద్ధారామం అని దీనిని పరిరక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.అలాగే బుద్ధుని ధమ్మ దీక్ష..ధమ్మ సందేశాలను వివరించి బుద్ధుని శాంతి అహింస ధర్మ మార్గాలను ఆచరించి ప్రపంచ శాంతికి దోహద పడాలని ఉద్ఘోషించారు. ఈ బౌద్ధ క్షేత్రం వలన ఇక్కడనివసించే అనకాపల్లి వాసుల అదృష్టమని అన్నారు.విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ మాటూరి శ్రీనివాస్ బొజ్జన్న కొండ పూర్వ చరిత్ర,విశిష్టత,గొప్పదనం గూర్చి వివరిస్తూ ఈ బొజ్జన్న కొండ పరిరక్షణ,పర్యావరణ పరిరక్షణ మరియు ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు తావులేకుండా చూడవలసిన బాధ్యతలను గూర్చి తెలియ చేసారు.స్థానిక సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేష న్ అధ్యక్షులు , విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య ఆర్గనైజింగ్ ప్రచార కార్యదర్శి బల్లా నాగభూష ణము మాట్లాడుతూ ఇంతటి అపూర్వ చారిత్రక ప్రాధాన్యత కలిగిన బొజ్జన్న కొండ శిధిలా వస్థకు చేరుకొనటం ఎంతో బాధాకరమని ప్రస్తుత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ బొజ్జన్న కొండ అభివృద్ధికి విడుదల చేసిన 15 కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో తక్షణమే పనులు ప్రారంభించి ఈ బౌద్ధ పర్యాటక కేంద్రం బొజ్జన్న కొండను ఒక అద్భుత పర్యాటక కేంద్రం గా తీర్చి దిద్ది అనకాపల్లికి మణిహారముగ ఒక ఆదర్శ వంతమైన బౌద్ధ క్షేత్రంగారూపొందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు..అలాగే " మన భూమి " క్యాలండర్ లను సమావేశములో బౌద్ధ భిక్షువుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి బోర వేణుగోపాల్ గౌతమ్,,గౌరవాధ్యక్షులు గొంది నవీన్, ఉపాధ్యక్షులు బొడ్డుకల్యాణ రావు,కోశాధికారి పెయ్యిల సిద్దార్థ, ఉపాధ్యక్షులుమాటూరి శ్రీనివాస రావు,సమాఖ్య సలహా సభ్యులు జె.వి.ఝాన్సీ లక్ష్మి, బీర రత్న కుమారి, యుర్ల వెంకట రావు,ఇతర సమాఖ్య సభ్యులు,పర్యాటక సందర్శకులు, బౌద్ధాభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతము గావించారు.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488